# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 93 పేజీలు : 08, వెల రూ. 5రూ/ శనివారం- 05 - ఏప్రిల్ - 2025

## రేవంత్ రెడ్డి బుద్ధిహీనంగా కంచ గచ్చిబౌలి అడవిని ధ్వంసం చేస్తున్నారు



2

- విలువైన వృక్ష, జంతుజాలం నష్టపోయిందని ఆవేదన
- వన్యప్రాణుల దారుణ హత్యపై సుప్రీంకోర్టు దృష్టి సారించాలని విజ్ఞప్తి
- ఈ రక్తపు మరకలు రాహుల్ గాంధీ చేతికి అంటాయని వ్యాఖ్య

## ప్రభుత్వ ఉద్యోగాలు పొందలేని వారికి ఉపాధి కార్యక్రమం: భట్టి విక్రమార్క

- ఉద్యోగాలు వస్తాయనే యువత ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేసిందని వ్యాఖ్య
- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 53 వేల మందికి నియామక పత్రాలు అందించామన్న భట్టి విక్రమార్క
- రాజీవ్ యువ వికాసం ద్వారా యువతకు ఉపాధి కల్పిస్తామన్న ఉప ముఖ్యమంత్రి



వివరాలు 2లో..

హైదరాబాద్ : ప్రభుత్వ ఉద్యోగాలు పొందలేని వారికి ఉపాధి కల్పించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ పరిధిలోని 112 మంది భూ నిర్వాసితులకు జెన్‌కో ఉద్యోగాలను కల్పించింది. ఈ మేరకు నియామక పత్రాలను భట్టి విక్రమార్క స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,

## బంపర్ ఆఫర్.. రూ.9కే చీర.. షాపు వాళ్ల దిమ్మతిరిగిపోయింది..



2

- మహిళలు ఇచ్చిన షాక్‌కు ఆ బట్టల షాపు యజమాన్యానికి దిమ్మతిరిగిపోయింది.
- 9 రూపాయలకే చీర అని తెలియగానే వందల మంది ఆడవాళ్లు షాపు ముందు
- చీరల కోసం గొడవ పెట్టుకున్నారు.

వికారాబాద్: ఓ బట్టల షాపు యజమాన్యం చేసిన ఓ మార్కెటింగ్ స్టంట్ బాంబులా బెడిసికొట్టింది. మహిళల దెబ్బకు వారికి దేవుడు కనిపించాడు. ఇంతకీ ఏం జరిగిందంటే.. వికారాబాద్‌లో కొత్తగా ఓ బట్టల షాపు ప్రారంభమైంది.

## ఫార్మాసిస్ట్ నాగాంజలి ఆత్మహత్యపై పవన్ రియాక్షన్

- బాధిత విద్యార్థిని కుటుంబానికి కూటమి ప్రభుత్వ అండగా ఉంటుందని భరోసా
- కచ్చితంగా చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని స్పష్టం
- యువతులకు భరోసా, ధైర్యం కల్పించాల్సిన బాధ్యత పోలీసులు తీసుకోవాలని సూచించారు.



2లో

ఆస్పత్రిలో ఏజీఎం లైంగిక వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకున్న ఫార్మాసిస్ట్ నాగాంజలి ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ స్పందిస్తూ.. ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

అమరావతి, ఏప్రిల్ 4: ఫార్మాసిస్ట్ నాగాంజలి ఆత్మహత్య ఘటనపై ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించారు. నాగాంజలి ఆత్మహత్య దురదృష్టకరమన్నారు. బాధిత విద్యార్థిని కుటుంబానికి కూటమి ప్రభుత్వ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆత్మహత్యకు కారకుడిపై చట్ట ప్రకారం చర్యలుంటాయన్నారు.

## జగన్ మోహన్ రెడ్డికి ఆత్మీయుల కన్నా ఆస్తులే ఎక్కువ




2

- ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా జగన్ కంటే ఎక్కువగా ప్రజా సమస్యలపై స్పందిస్తానని
- ప్రజాసమస్యలపై మాట్లాడాల్సిన అవసరం ఉందని షర్మిల అభిప్రాయపడ్డారు.
- "వైఎస్ జగన్ డబుల్ స్టాండర్డ్ రాజకీయాలు మరోసారి బయటపడ్డాయి.

విజయవాడ: వైసీపీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి

## ఫైర్ సేఫ్టీ అలారం ఎందుకు పని చేయలేదో దర్యాప్తు చేస్తున్నాం: అనిత

- ఏపీ సచివాలయంలో అగ్నిప్రమాదం
- అగ్నిప్రమాదంపై శాఖాపరమైన విచారణ జరుగుతుందన్న అనిత
- అన్ని కోణాల్లో విచారణ జరుగుతుందన్న హోం మంత్రి

2



## మంగళగిరి ప్రజలను గుండెల్లో పెట్టుకుని పని చేస్తా



వివరాలు 2లో..

- రెండో రోజూ 'మన ఇల్లు - మన లోకేశ్' కార్యక్రమం
- పేదలకు స్వయంగా శాశ్వత ఇంటి పట్టాలు పంపిణీ చేసిన మంత్రి లోకేశ్
- ఏప్రిల్ 13న మంగళగిరిలో 100 పడకల ఆసుపత్రికి భూమి పూజ చేసి వచ్చే ఏడాది ఏప్రిల్ 13కి ప్రారంభోత్సవం చేస్తానని హామీ

అమరావతి : మంగళగిరిలో రెండో రోజు మంత్రి నారా లోకేశ్ 'మన ఇల్లు-మన లోకేశ్?' కార్యక్రమం ప్రారంభించారు. పేదలకు స్వయంగా శాశ్వత ఇంటి పట్టాలు పంపిణీ చేపట్టారు. యర్రబాలెం గ్రామానికి చెందిన 248 మందికి, నీరుకొండ గ్రామానికి చెందిన 99 మందికి, రత్నాల చెరువుకు చెందిన 199 మందికి శాశ్వత ఇంటి పట్టాలు స్వయంగా అందచేశారు. రెండవ రోజు మొత్తంగా 546 మంది లబ్దిదారులకు సొంత ఖర్చులతో బట్టలు పెట్టి మరీ ఉచితంగా శాశ్వత ఇంటి పట్టాలు అందించారు. ఈ ఏప్రిల్ 13న మంగళగిరిలో 100 పడకల ఆసుపత్రికి భూమి పూజ చేసి వచ్చే ఏడాది ఏప్రిల్ 13కి ప్రారంభోత్సవం చేస్తానని హామీ ఇచ్చారు. రూ.1000 కోట్ల ఆస్తిపై శాశ్వత హక్కు: మంగళగిరి ప్రజలను గుండెల్లో

## అమరావతిలో మెగా గ్లోబల్ మెడిసిటీ

## ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రి : చంద్రబాబు

## రాష్ట్రంలో వైద్యసేవల్ని మరింత విస్తృత పరచాలని

- అవసరాన్ని బట్టి పీహెచ్‌సీ, సీహెచ్‌సీల్లో వర్చువల్ వైద్యసేవలు అందించాలన్న సీఎం చంద్రబాబు
- రాష్ట్రంలో కొత్తగా 13 డీ-అడిక్షన్ సెంటర్లు ఏర్పాటుకు ఆదేశం - వైద్యారోగ్యశాఖపై సీఎం సమీక్ష
- కొత్తగా మరో 13 డ్రగ్ డీఎడిక్షన్ సెంటర్లను ఏర్పాటు చేయాలని సమావేశంలో ముఖ్యమంత్రి స్పష్టం





వివరాలు 2లో..

అమరావతి : రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 100 పడకల నుంచి 300 పడకల సామర్థ్యంతో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు స్థాపించేలా కార్యాచరణ ప్రారంభించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. మొత్తం 175 నియోజకవర్గాలకు గాను 100 పడకలకు పైగా సామర్థ్యం ఉన్న ఆస్పత్రులు ఇప్పటికే 70 వరకు ఉన్నాయని, మిగిలిన 105 నియోజకవర్గాల్లో మల్టీ స్పెషాలిటీ హాస్పటల్స్ నిర్మాణం జరిగేలా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో: పీపీపీ పద్ధతిలో ఆస్పత్రులు నిర్మించి, నిర్వహించేలా ఆలోచన చేయాలని, ఇందుకోసం

## వక్ఫ్ బిల్లు ఆమోదంపై స్పందించిన మోదీ

- వక్ఫ్ సవరణ బిల్లుపై సుప్రీం ఆశ్రయిస్తామన్న కాంగ్రెస్
- బిల్లు ఆమోదం చరిత్రాత్మక మలుపన్న మోదీ



2

ఢిల్లి : పార్లమెంట్‌లో ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగబద్ధతను సుప్రీంకోర్టులో సవాల్ చేస్తామని కాంగ్రెస్ తెలిపింది. రాజ్యాంగ సూత్రాలు, నిబంధనలపై దాడి చేస్తున్న మోదీ ప్రభుత్వాన్ని ప్రతిఘటిస్తూనే ఉంటామని వ్యాఖ్యానించింది. ఈ మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. "కాంగ్రెస్ అతి త్వరలో సుప్రీంకోర్టులో వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తుంది. సీఏఏ, ఆర్టీఐ, ప్రార్థనా స్థలాల చట్టం, ఎన్నికల నియమాలపై చేసిన సవరణలను గతంలో సుప్రీంకోర్టులో సవాల్ చేశాం. వాటిపై విచారణ జరుగుతోంది" అని జైరాం రమేశ్ పేర్కొన్నారు. మరోవైపు, పార్లమెంట్?లో వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదం పొందడంపై ప్రధాని మోదీ స్పందించారు. కొన్ని దశాబ్దాలుగా వక్ఫ్ వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం లోపించిందని పేర్కొన్న

## ఫైర్ సేఫ్టీ అలారం ఎందుకు పని చేయలేదో దర్యాప్తు చేస్తున్నాం: అనిత

మొదటి పేజి తరువాయి

అమరావతి : ఏపీ సచివాలయంలోని 2వ బ్లాక్ లో ఈ ఉదయం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఘటన జరిగిన ప్రదేశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు చీఫ్ సెక్రటరీ విజయానంద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, హోం మంత్రి అనిత, జీఏడీ పొలిటికల్ సెక్రటరీ ముఖేశ్ కుమార్ మీనా ఉన్నారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ... అగ్నిప్రమాదంపై శాఖాపరమైన విచారణ జరుగుతుందని చెప్పారు. బ్యాటరీ రూమ్ పూర్తిగా కాలిపోయిందని తెలిపారు. ఫైర్ సేఫ్టీ అలారం ఎందుకు పని చేయలేదో దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లో విచారణ జరుగుతుందని తెలిపారు. సచివాలయంలోని అన్ని బ్లాక్స్ ను పూర్తిగా తనిఖీ చేసి అగ్నిప్రమాదాల విషయంలో ఏమేరకు సురక్షితంగా ఉన్నాయో రిపోర్టు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. డిప్యూటీ సీఎం, హోం మంత్రి, ఆర్థిక మంత్రి ఉండే కీలక బ్లాకులో ప్రమాదం జరగడం పట్ల ఆమె ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

## అమరావతిలో మెగా గ్లోబల్ మెడిసిటీ - ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రి

మొదటి పేజి తరువాయి



ముందుకొచ్చే సంస్థలకు పరిశ్రమల తరహాలోనే సబ్సిడీలు ఇచ్చే విధానం రూపొందించాలని చెప్పారు. సచివాలయంలో ఆరోగ్య శాఖపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి, చెప్పారు. అమరావతిలో మెగా గ్లోబల్ మెడిసిటీ ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రపంచ దేశాలన్నీ వైద్యం కోసం అమరావతి వచ్చేలా అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దాలని చెప్పారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో రాష్ట్రంలో అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని అధికారులకు చెప్పారు. పీహెచ్‌సీ, సీహెచ్‌సీ స్థాయిలో వైద్యులు అందుబాటులో లేని సమయంలో రోగులకు వర్చువల్ విధానంలో ప్రాథమిక సేవలు అందేలా చూడాలన్నారు. క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రక్రియపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. రూ.32.5 కోట్లతో 25 డ్రగ్ డీఎడిక్షన్ సెంటర్లను బలోపేతం చేయడంతో పాటు, కొత్తగా మరో 13 డ్రగ్ డీఎడిక్షన్ సెంటర్లను ఏర్పాటు చేయాలని సమావేశంలో ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే ఏజెన్సీ ఏరియాలోని పీహెచ్‌సీల్లో వైద్య ఖాళీల భర్తీ, విజయనగరంలో కొత్తగా 8 డయాలసిస్ సెంటర్ల ఏర్పాటు, ఎన్టీఆర్, విజయనగరం, బాపట్ల జిల్లాల్లో డయాలసిస్ మెషిన్లు పెంచడం, కొవ్వూరు-నిడదవోలు సీహెచ్‌సీలను అప్‌గ్రేడ్ చేయడం తదితర అంశాలపైన మార్గదర్శకాలు జారీ చేశారు. కుప్పంలో అమలు చేస్తున్న టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ అభివృద్ధి చేసిన వినూత్న ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం డిజిటల్ నెర్వ్ సెంటర్ పురోగతి గురించి ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను ఉపయోగించి ఆరోగ్య సంరక్షణ అందించడానికి డిజిటల్ నెర్వ్ సెంటర్ దోహదపడుతుందన్నారు దేశంలోనే అత్యధికంగా 4.47 కోట్ల (88 శాతం) మందికి రాష్ట్రంలో అభా కార్డులు జారీ అయ్యాయనీ అధికారులు తెలిపారు.

## వక్ఫ్ బిల్లు ఆమోదంపై స్పందించిన మోదీ

మొదటి పేజి తరువాయి

ఆయన తాజా బిల్లుతో ఇన్నాళ్లూ అట్టడుగున ఉండిపోయిన వర్గాలకు మేలు చేకూరుతుందని అన్నారు. వారి గళం వినిపించే అవకాశం దక్కుతుందని వెల్లడించారు.

**'ఇదొక చారిత్రక మలుపు'**

వక్ఫ్ సవరణ బిల్లు, ముసల్మాన్ వక్ఫ్ (ఉపసంహరణ) బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలపడాన్ని చరిత్రాత్మక మలుపుగా మోదీ అభివర్ణించారు. సామాజిక-ఆర్థిక న్యాయం, పారదర్శకత, సమ్మిళిత వృద్ధి కోసం సమష్టి అన్వేషణలో ఓ కీలక ఘట్టమని కొనియాడారు. ఇలాంటి చట్టాల బలోపేతం కోసం సహకరించిన కమిటీ సభ్యులు, చర్చల్లో పాల్గొన్న ఎంపీలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇందులో సవరణల కోసం పార్లమెంటరీ కమిటీకి తమ విలువైన సూచనలు పంపిన పౌరులకు ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. ఈ మేరకు ఎక్స్ పోస్ట్ లో పేర్కొన్నారు.

## రేవంత్ రెడ్డి బుద్ధిహీనంగా కంచ గచ్చిబౌలి అడవిని ధ్వంసం చేస్తున్నారు

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్ : కంచ గచ్చిబౌలిలోని చిట్టడవిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత నిర్దయగా ధ్వంసం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. దీనివల్ల విలువైన వృక్ష, జంతుజాలం నష్టపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హెచ్‌సీయూ అడవులను ధ్వంసం చేయడంతో ఓ జింక ప్రాణాలు కోల్పోయిందని, ఆ రక్తపు మరకలు కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేతికి అంటాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వన్యప్రాణుల ఈ దారుణ హత్యపై సుప్రీంకోర్టు దృష్టి సారించాలని తాను కోరుతున్నానని ఆయన అన్నారు. కంచ గచ్చిబౌలిలో 100 ఎకరాల్లో చెట్లను నరికివేయడంతో హెచ్‌సీయూ సౌత్ క్యాంపస్ హాస్టల్ వైపు ఒక జింక వచ్చిందని తెలిపారు. జింకను చూడగానే కుక్కలు మొరుగుతూ దానిపై విచక్షణారహితంగా దాడి చేశాయని ఆయన పేర్కొన్నారు. ఈ దాడిలో జింక తీవ్రంగా గాయపడటంతో హెచ్‌సీయూ విద్యార్థులు, సిబ్బంది వెటర్నరీ ఆసుపత్రికి తరలించారని, కానీ అది మృతి చెందిందని ఆయన తెలిపారు. ప్రస్తుతం చాలా జింకలు జనావాసాల్లోకి వస్తున్నాయని, వాటిని పట్టణవాసులు ఆదరించి నీళ్లు అందిస్తున్నారని ఆయన చెప్పారు. మూడు రోజుల్లో 100 ఎకరాల్లో పచ్చని చెట్లను నరికివేయడంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. పర్యావరణానికి హాని కలిగించే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు

## బంపర్ ఆఫర్.. రూ.9కే చీర.. షాపు వాళ్ల దిమ్మతిరిగిపోయింది..

మొదటి పేజి తరువాయి

షాపును ప్రమోట్ చేసుకోవటానికి.. మార్కెటింగ్ స్టంట్‌లో భాగంగా ఓ పెద్ద ఆఫర్ పెట్టారు. కేవలం 9 రూపాయలకే చీర అని ప్రకటించారు. 9 రూపాయలకే చీర అని తెలియగానే మహిళలు పెద్ద సంఖ్యలో ఆ షాపు దగ్గరకు వచ్చారు. కొన్ని వందల మంది చీరల కోసం ఎగబడ్డారు. బ్యారికేడ్లు తోసుకుని మరి షాపులోకి వెళ్లడానికి ప్రయత్నించారు. అక్కడికి వచ్చిన వందల మంది మహిళల్ని అదుపు చేయటం షాపు వాళ్లకు సాధ్యం కాలేదు. దీంతో పోలీసులకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. పోలీసులు వచ్చినా వారిని అదుపు చేయలేకపోయారు. బ్యారికేడ్ల అవతల ఉన్న మహిళలు ఒకర్ని ఒకరు తోసుకుంటూ..కొట్టుకుంటూ నానా గలబ చేశారు. వచ్చిన వందలాది మందికి చీరలు అందజేయటం బట్టల షాపు వాళ్లకు వీలు కాలేదు. దీంతో మహిళలు వారిపై తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు. ఆ కోపంలో షాపు వాళ్లతో పాటు పోలీసులతో కూడా వాగ్వివాదానికి దిగారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. వీడియోపై మిశ్రమ స్పందన వస్తోంది. కొంతమంది మహిళల్ని తిడుతుంటే.. మరికొంతమంది ఆఫర్ పెట్టి మహిళల్ని ఇబ్బంది పెట్టిన షాపు యజమాన్యంపై ఫైర అవుతున్నారు.

## పార్లమెంట్ నిరవధిక వాయిదా - వక్ఫ్ సహా 16బిల్లులకు ఆమోదం

2025 : లోక్‌సభ నిరవధికంగా వాయిదాపడింది. దీంతో జనవరి 31న ప్రారంభమైన బడ్జెట్ సమావేశాలు ముగిశాయి. ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోనియా చేసిన వ్యాఖ్యలపై దుమారం తర్వాత వాయిదాపడిన లోక్‌సభ, తిరిగి 12గంటలకు సమావేశం కాగానే స్పీకర్ ఓం బిర్లా సభను నిరవధికంగా వాయిదా వేసినట్లు ప్రకటించారు. ఈ సమావేశాల్లో 16బిల్లులు ఆమోదం పొందటంతోపాటు సభ 118శాతం పనిచేసినట్లు తెలిపారు. ఆర్థిక బిల్లు సహా వివిధ మంత్రిత్వ శాఖల గ్రాంట్ల డిమాండ్లకు లోక్‌సభ ఆమోదంతో బడ్జెట్ ప్రక్రియ పూర్తయింది. రాష్ట్రపతి పాలనలో ఉన్న మణిపూర్ బడ్జెట్‌కు కూడా లోక్‌సభ ఆమోదముద్ర వేసింది. అధికార ప్రతిపక్షాల బలప్రదర్శనకు కారణమైన వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై సుదీర్ఘ చర్చ తర్వాత లోక్‌సభ ఆమోదం తెలిపింది.

రాజ్యసభలో 119శాతం ఉత్పాదకత

లోక్‌సభ వాయిదా పడిన కొద్దిసేపటికే రాజ్యసభను కూడా నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్ ప్రకటించారు. వక్ఫ్ (సవరణ) బిల్లుతోపాటు పలు కీలక అంశాలపై చర్చించినట్లు ఆయన వెల్లడించారు. సభ ఉత్పాదకత 119 శాతంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఏప్రిల్ 3న (గురువారం) ఉదయం 11 గంటల నుంచి వేకువజామున 4.02 వరకు సభను నిర్వహించామని,

# జగన్ మోహన్ రెడ్డికి ఆత్మీయుల కన్నా ఆస్తులే ఎక్కువ

మొదటి పేజి తరువాయి




గురించి మాట్లాడేందుకు తానెప్పుడూ సిద్ధంగానే ఉంటానని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా జగన్ కంటే ఎక్కువగా ప్రజా సమస్యలపై స్పందిస్తానని చెప్పారు. విజయవాడలో షర్మిల మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి పవర్ షేర్ల విషయంలో జగన్, షర్మిల మధ్య వివాదంపై మీడియా ప్రతినిధులు ఆమెను ప్రశ్నించారు. అయితే మీడియా ప్రతినిధుల తీరుపై షర్మిల అసహనం వ్యక్తం చేశారు. తాను ప్రజా సమస్యలపై మాట్లాడితే దాన్ని హైలెట్ చేయడం లేదని, ఇతర అంశాల గురించి మాట్లాడినప్పుడు మాత్రం కవరేజీ ఇస్తున్నట్లు చెప్పుకొచ్చారు. జగన్‌తో తనకున్న విబేధాల గురించి మాట్లాడతానని, అంతకంటే ముందు ప్రజాసమస్యలపై మాట్లాడాల్సిన అవసరం ఉందని షర్మిల అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి మాట్లాడుతూ.."వైఎస్ జగన్ డబుల్ స్టాండర్డ్ రాజకీయాలు మరోసారి బయటపడ్డాయి. వక్ఫ్ బిల్లు అంశంలో వైసీపీ ద్వంద్వ వైఖరి ఖండిస్తున్నా. వక్ఫ్ సవరణ బిల్లును నిన్నటి వరకూ వ్యతిరేకిస్తున్నట్లు వైసీపీ కబుర్లు చెప్పింది. ఎన్డీఏకు బలం ఉన్న లోక్ సభలో వ్యతిరేకించి.. కేంద్రానికి కీలకమైన రాజ్యసభలో మాత్రం అనుకూలంగా ఓటేసింది. జగన్ సూచనలతోనే రాజ్యసభలో ఆ పార్టీ ఎంపీలు వక్ఫ్ బిల్లుకు మద్దతు తెలిపారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ఓటింగ్ తర్వాత విప్ జారీతో వైసీపీ డ్రామా ఆడింది. ఓటింగ్ తర్వాత విప్.. లోక్ సభ చరిత్రలోనే లేదంటూ విమర్శలు వస్తున్నాయి. జగన్ తీరును జాతీయ మీడియా ఎండగడుతోంది. ఆంధ్రప్రదేశ్‌కు ప్రధాని మోదీ మళ్లీ వచ్చి మట్టి, నీరు ఇచ్చి వెళ్లిపోతారా?. ప్రధాని మోదీ మమ్మల్ని కలిసే అవకాశం ఇస్తే కచ్చితంగా మేం ప్రశ్నిస్తాం. కానీ, మోదీ వచ్చినప్పుడు మా పార్టీ వాళ్లను హౌస్ అరెస్టులు చేస్తారు కదా?. నేను మాట్లాడే ప్రజా సమస్యల కన్నా.. నేను మాట్లాడే ఇతర అంశాలనే మీడియా హైలెట్ చేస్తోంది. నిన్న కూడా వక్ఫ్ యాక్ట్ అంశం వదిలిపెట్టి వివేకా హత్య అంశాన్నే మీడియా హైలెట్ చేసింది. జగన్ వాదనలపై మాట్లాడితే పోలవరం అంశం పక్కకు వెళ్లి మిగిలిన అంశాలు హైలెట్ అవుతున్నాయి. ప్రజా సమస్యలపై మాట్లాడినప్పుడు నాకు కవరేజి ఇవ్వండి. జగన్ రెడ్డి స్వయంగా ఏంఓయూపై సంతకం పెట్టారు. నా పిల్లలకు ఆస్తి ఇస్తున్నట్లు ఆయనే ప్రకటించారు. గిఫ్ట్ డీడ్‌ను మా అమ్మ విజయలక్ష్మికి జగన్ చేశారు. గిఫ్ట్ ఇచ్చి మళ్లీ ఇచ్చిన షేర్లు వెనక్కి ఇవ్వాలని ఆమెపై కేసు వేశారు. తల్లిపై కేసులు వేసిన కొడుకుగా జగన్ రెడ్డి మిగిలిపోతారు. ఆయన నన్ను ప్రభావితం చేసే స్థాయి దాటిపోయారు. సొంత మేనల్లుడు, మేనకోడలు ఆస్తులు లాక్కుంటున్నారు. వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి వంటి వారిని అడ్డం పెట్టుకుని మా మీద నిందలు వేశారు. ఆయనకు ఆత్మీయుల కన్నా ఆస్తులే ముఖ్యం అనుకుంటా" అని అన్నారు.

## ఫార్మాసిస్ట్ నాగాంజలి ఆత్మహత్యపై పవన్ రియాక్షన్

మొదటి పేజి తరువాయి



రాజమండ్రిలో ఫార్మసీ విద్యార్థిని నాగాంజలి ఆత్మహత్య దురదృష్టకరమని.. ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నట్లు తెలిపారు. కిమ్స్ ఆసుపత్రిలో ఇంటర్న్‌గా ఉన్న నాగాంజలి తన సూసైడ్ నోట్‌లో కారకుడిగా పేర్కొన్న ఆసుపత్రి ఏజీఎం డా.దువ్వాడ దీపక్‌ను ఇప్పటికే అరెస్టు చేసినట్లు పోలీసులు తెలియచేశారన్నారు. కచ్చితంగా చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. విద్యార్థినులు, యువతుల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందన్నారు. ఇటువంటి ఘటనలు చోటు చేసుకున్నప్పుడు పోలీసు శాఖ కూడా మరింత పకడ్బందీగా చర్యలు చేపట్టడంతో పాటు బాధిత వర్గం ఆవేదనను, భావోద్వేగాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. తోటి విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడితే విద్యార్థులు ఆందోళనకు లోనవుతారని తెలిపారు. కోల్‌కతాలోని ఆర్జీకర్ మెడికల్ కాలేజీలో చోటు చేసుకున్న అత్యాచార, హత్య ఘటన సమయంలో మెడికోలు ఆందోళనలు చేయడాన్ని దృష్టిలో ఉంచుకోవాలన్నారు. విద్యార్థులకు, యువతులకు భరోసా, ధైర్యం కల్పించాల్సిన బాధ్యత పోలీసులు తీసుకోవాలని సూచించారు. రాజమండ్రి ఘటన నేపథ్యంలో అనుసరించాల్సిన జాగ్రత్తలు, చర్యల గురించి హోంశాఖ మంత్రి అనిత, డీజీపీకి తెలియజేయనున్నట్లు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

ట్రైన్ వాష్‌రూమ్‌లో బాలికపై దారుణం

**స్వగ్రామానికి మృతదేహం..**

కిమ్స్ ఆస్పత్రిలో ఏజీఎం దీపక్ వేధింపులతో అధిక మోతాదులో మత్తుమందు తీసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఫార్మసిస్ట్ నాగాంజలి చికిత్స పొందుతూ మృతిచెందింది. 12 రోజుల పాటు వెంటిలేటర్‌పై మృత్యువుతో పోరాడిన ఆమె.. చివరకు ఓడిపోయింది. దీంతో నాగాంజలి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమండ్రి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం పూర్తి అయిన అనంతరం ఆమె స్వగ్రామం ఏలూరు జిల్లా జీలుగుమిల్లీ మండలం రౌతుగూడెం స్వగృహానికి నాగాంజలి పార్థివదేహం చేరుకుంది. అంబులెన్స్ లో మృతదేహాన్ని స్వగృహానికి చేర్చారు అధికారులు. అంజలి నివాస వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జీలుగుమిల్లీ పోలీసులు భద్రత ఏర్పాట్లు చేశారు. ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన తన బిడ్డ ఎలాగైనా ప్రాణాలతో తిరిగి వస్తుందను అనుకున్న తల్లిదండ్రులకు ఆమె మృతదేహం రావడంతో కన్నీరుమున్నీరుగా రోదిస్తున్నారు. నాగాంజలి మృతదేహాన్ని చూసేందుకు ఆమె నివాసం వద్దకు భారీగా గ్రామస్తులు చేరుకుంటున్నారు.

# మంగళగిరి ప్రజలను గుండెల్లో పెట్టుకుని పని చేస్తా

మొదటి పేజి తరువాయి



ఏ సమస్య వచ్చినా పరిష్కరించే బాధ్యత తాను తీసుకుంటామని లోకేశ్ హామీ ఇచ్చారు. స్వచ్ఛ భారత్?లో మంగళగిరిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చి దిద్దుతానని అన్నారు. స్వచ్ఛ మంగళగిరి కోసం ప్రజలందరి సహకారం అవసరమని తెలిపారు. ఎవరూ ఇళ్ల ముందు చెత్త వేయొద్దని, ఎవరైనా ఇంటి ముందు చెత్త వేస్తే వారితో కలిసి తానూ ఆ చెత్త ఎత్తుతానన్నారు. బహిరంగ మార్కెట్?లో రూ.1000 కోట్ల విలువైన ఆస్తిపై శాశ్వత హక్కు మంగళగిరి ప్రజలకు కల్పిస్తున్నామని తెలిపారు. తనకు ఎంత ఎక్కువ మెజార్టీ ఇస్తే అంత బలమొస్తుందని ఆనాడే చెప్పానని గుర్తు చేశారు. తాను ఎక్కడికి వెళ్లినా మంగళగిరి తన గుండెల్లో ఉంటుందని లోకేశ్? స్పష్టం చేశారు.

**మంగళగిరి ప్రజలను గుండెల్లో పెట్టుకుని పనిచేస్తా: మంత్రి లోకేశ్**

'దశాబ్దాల సమస్యకు 10 నెలల్లోనే పరిష్కారం' - ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన మంత్రి లోకేశ్

సీఎం చంద్రబాబుతోనే పోటీ: కూటమి ప్రభుత్వం ఓ క్రమ పద్ధతిలో సూపర్-6 హామీలన్నింటినీ అమలు చేసి తీరుతుందని స్పష్టం చేశారు. తన పోటీ సీఎం చంద్రబాబుతో అని ప్రతి విషయంలోనూ ఆయనతో పోటీపడేందుకు ప్రయత్నిస్తానని వెల్లడించారు. కుప్పం కంటే మంగళగిరిలో ఒక్క ఓటైన ఎక్కువ వస్తుందని చంద్రబాబుతో చేసిన ఛాలెంజ్‌ను నిలబెట్టుకోవడం ఆనందంగా ఉందన్నారు. మంగళగిరిలో భూగర్భ డ్రైనేజి, భూగర్భ గ్యాస్‌తోపాటు, భూగర్భ విద్యుత్‌ను తీసుకువచ్చి అభివృద్ధిలోనూ, స్వచ్ఛతలోనూ దేశానికే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ధీమా వ్యక్తం చేశారు. ఆనందంలో లబ్ధిదారులు: ఇంటి పట్టా అర్జీ కోసం జిరాక్స్?లకే వేలాది రూపాయలు ఖర్చు పెట్టిన ఘటనలను లబ్ధిదారులు గుర్తు చేసుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగి ఎన్నో అవమానాలను భరించామని వాపోయారు. దశబ్ధాలుగా నెరవేరని కలను మంత్రి నారా లోకేశ్ 10 నెలలలో సాకారం చేయటం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంగళగిరి నియోజకవర్గంలో శాశ్వత ఇంటి పట్టా అందుకున్న లబ్ధిదారులు తమ బాధలను మరచి ఇంటి పట్టా అందుకున్న సంతోషంలో మునిగితేలుతున్నారు. తమకు శాశ్వత ఇంటి పట్టా అందించిన మంత్రి నారా లోకేశ్ శాశ్వతంగా మంగళగిరిని ఏలాలని యర్రబాలెం గ్రామానికి చెందిన 70 ఏళ్ల కాజ్జా భారతి అనే వృద్ధురాలు ఆకాంక్షించారు. ఎస్టీ సామాజికవర్గానికి చెందిన తాము కుమార్తెతో కలిసి యర్రబాలెం ఆంజనేయస్వామి గుడి వద్ద పూరిపాక ఏర్పాటు చేసుకుని 17 ఏళ్లుగా నివాసం ఉంటున్నామని అన్నారు. తన కుమార్తెకు ఇద్దరు సంతానమని భర్త లేకపోవడంతో ప్రభుత్వం తనకు పెన్షన్ అందిస్తోందని తెలిపారు. పూరిళ్లు కావడంతో వర్షాకాలంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. లోకేశ్ ఇప్పుడు శాశ్వత పట్టా మంజూరు చేయడంతో నూతన ఇల్లు నిర్మించుకుంటామని సంతోషంగా చెప్పారు.

## ప్రభుత్వ ఉద్యోగాలు పొందలేని వారికి ఉపాధి కార్యక్రమం: భట్టి విక్రమార్క

మొదటి పేజి తరువాయి



ప్రత్యేక తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని ఆశించి యువత పోరాటం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వారి ఆశలను నెరవేరుస్తూ ఇప్పటికే 53 వేల మందికి నియామక పత్రాలను అందజేసిందని తెలిపారు. ప్రాజెక్టులలో భూమిని కోల్పోయిన వారికి ఉద్యోగాలు ఇస్తామని గత ప్రభుత్వ నేతలు చెప్పారని, కానీ భూనిర్వాసితులు వృద్ధులైపోయినా ఉద్యోగాలు రాలేదని ఆయన విమర్శించారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం వెంటనే ఉపాధి అవకాశాలు కల్పిస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు పొందలేని వారి కోసం రాజీవ్ యువ వికాసం ద్వారా యువతకు ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ పథకం కోసం రూ. 9 వేల కోట్లు కేటాయించినట్లు ఆయన వెల్లడించారు. ప్రపంచ ప్రసిద్ధి పొందిన కంపెనీలు హైదరాబాద్ నగరంలో పెట్టుబడులు పెట్టేలా ఒప్పందాలు కుదుర్చుకుంటున్నామని ఆయన అన్నారు. రాజీవ్ గాంధీ సూచన మేరకు నేదురమల్లి జనార్ధన్ రెడ్డి హైటెక్ సిటీకి శంకుస్థాపన చేశారని, నేడు ఐటీ రంగం ఎంతో మందికి ఉపాధి కల్పిస్తోందని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే ఫ్యూచర్ సిటీలో మరిన్ని కంపెనీలు ఏర్పాటయ్యేలా కృషి చేస్తామని ఆయన అన్నారు. హైదరాబాద్‌ను విస్తరిస్తే మరిన్ని పెట్టుబడులు వస్తాయని, దాని ద్వారా ఉపాధి కూడా పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL

## సంపాదకీయం

# ఆ'నల్లదనం'లో విశ్వ సౌందర్యం

'నాకు నాలుగేళ్ల వయసులో, నన్ను మళ్లీ గర్భంలోకి పంపించి, నలుపు రంగు తీసేసి తెల్లగా, అందంగా మార్చగలవా అని మా అమ్మను అడిగాను. నల్ల రంగులో పుట్టకపోవడమే మంచిది అన్న అభిప్రాయాలను వింటూనే నా జీవితంలో యాభై సంవత్సరాలు గడిపేశాను'%-% తన శరీర ఛాయపై ఒక అవమానకరమైన వ్యాఖ్యకు ప్రతిస్పందనగా కేరళ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శారదా మురళీధరన్ ఒక సామాజిక మాధ్యమంలో చేసిన పోస్ట్‌లోని వ్యాఖ్య అది. ఒక ఉన్నత పదవిలో ఉన్న ఆ విద్యావతి వ్యాఖ్య మన ప్రజాసంస్కృతిలో ఒక ప్రాముఖ్యం గల సందర్భం. కోట్లాది భారతీయ మహిళల (చాలా మంది పురుషుల) మనసులోని మూగవేదన, నిత్య జీవితంలో అనుభవిస్తున్న బాధలు, యాతనలను గుండె లోతుల్లోంచి వచ్చిన మాటల్లో శారద వ్యక్తం చేశారు. ఇటువంటి బాధాకర విషయాన్ని అంగీకరించేందుకు మీకు మనోబలం ఉండాలి. ఆ సత్యాన్ని బహిరంగంగా చెప్పేందుకు మీకు ధైర్యముండాలి. అందుకు మీకు విశేష అధికారం, మాట్లాడగల శక్తి, చెప్పిన దాన్ని వింటారనే భరోసా మీకు ఎంతైనా అవసరం. అటువంటి మానసిక క్లేశానికి గురయినవారు ఆ వ్యాకులత నుంచి విముక్తి పొందగలరనడానికి శారద వ్యాఖ్యలే తార్కాణం. కచ్చితంగా 65 సంవత్సరాల క్రితం (మార్చి 1960లో) రామ్ మనోహర్ లోహియా 'స్కిన్ కలర్ అండ్ బ్యూటీ' (చర్మం రంగు, అందం) అన్న ఒక అసాధారణ వ్యాసాన్ని రాశారు. 'రంగు నిరంకుశత్వం'పై విమర్శకు పథనిర్దేశం చేసిన రచన అది. స్త్రీ అందాన్ని శ్వేత వర్ణంతో ముడిపెట్టే ఆలోచనా ధోరణులను బద్దలు చేసేందుకు లోహియా ఆ వ్యాసం ద్వారా ప్రయత్నించారు: ప్రేమించే మహిళ, ప్రేమించబడే మహిళ నల్లగా ఉన్నా లేదా తెల్లగా ఉన్నా నక్షత్రకాంతిమయమైన ఆకాశం సౌందర్యంతో ప్రకాశిస్తుంది' అని ఆయన అన్నారు. సోషల్ మీడియాలో శారద పోస్ట్‌ను, లోహియా వ్యాసంతో కలిపి చదివినప్పుడు తెల్ల చర్మం కోసం వెర్రి ఆరాటం అంత తేలికైన వ్యవహారం కాదని నాకు అర్థమయింది. చర్మం రంగు నల్లగా ఉన్నవారిపై దురభిప్రాయాలు మనకాలంలో ఇంకా ప్రబలంగా ఉన్న సాంస్కృతిక, సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతల స్వభావాన్ని అర్థం చేసుకునేందుకు తోడ్పడుతాయి. శరీర ఛాయపై ఈ చర్చలోని చాలా అంశాలను ఇటీవల ఒక విద్వత్ గ్రంథం '%ఙష్ట్రవ =శీర్‌శ్రీవసష్ట్రవ జశీఎజఖుఅశీల్ శీ దీముఖ్‌ఎూశీశ్రీ‌ఙ్‌అఎం%' ప్రస్తావించింది. %మీుఇఅవ ావవసం జతీుఖఅస్త్ర% ఆ గ్రంథం ప్రారంభ వాక్యాలలోనే ఆ అంశాలను ఇలా సంక్షేపించారు: 'అందం రాజకీయ సంబంధమైన వ్యవహారమే. విజేతలు కోరుకునే బహుమానమది. కురూపితనం అనేది సామాజికంగా ఉన్నతస్థాయిలో ఉన్నవారు తమ ఆధిక్యతను, తమకంటే తక్కువ వారు అని భావిస్తున్న వర్గాలపై ప్రయోగించే ఆయుధం'. సౌందర్యాత్మక తీర్పుపై ఇటువంటి రాజకీయ అభిప్రాయాన్నే లోహియా వ్యక్తం చేశారు: రాజకీయాలు సౌందర్యాత్మకతను ప్రభావితం చేస్తాయిబీ అధికారం సైతం, ముఖ్యంగా పోటీలేని అధికారం చాలా అందంగా కనిపిస్తుంది'. 'నల్లదనంపై దరభిప్రాయాలు' అని శషబిషలు లేకుండా తాను పేర్కొన్న దృగ్విషయంపై శారద వ్యాఖ్యలు స్పష్టంగా ఎత్తి చూపాయి. 'పక్షపాతం కేవలం నలుపునకు వ్యతిరేకంగా మాత్రమే కాదు... చర్మం నల్లగా ఉండడం గురించి, అదేదో సిగ్గు పడాల్సిన విషయంలా.. నలుపు కేవలం ఒక రంగు కాదు, నలుపు అనేది మంచిది కాదు, నలుపు చల్లని నిరంకుశత్వం, ఒక గాఢాంధకారం' అని ఆమె అన్నారు. ఎటువంటి రూపకాలంకారాలకు పోకుండా శుద్ధ నల్లదనాన్ని ఆమె అంగీకరించారు. సొంతం చేసుకున్నారు. 'నేను నల్లదనాన్ని తవ్వుతున్నాను' (ఐ డిగ్ బ్లాక్) అని ఆమె వ్యాఖ్యానించారు. ఇది అమెరికన్ నల్లజాతి ప్రజల పోరాట సంస్కృతి స్ఫూర్తితో చేసిన వ్యాఖ్య. అమానుష అణచివేతకు వ్యతిరేకంగా నిరసనలు ఎల్లప్పుడూ బాహ్య సమాజాల నుంచి ఉత్తేజం పొందడం కద్దు. అమెరికా నల్లజాతి ప్రజల నిరసనోద్యమాలను లోహియా పూర్తిగా సమర్థించారు. ఆ ఉద్యమకారులకు ఆయన స్నేహితుడు. అమెరికాలో జాతిపరమైన చీలికలకు వ్యతిరేకంగా నిర్వహించిన ఆందోళనలో పాల్గొని ఆయన అరెస్ట్ అయ్యారు. ఒక విరుద్ధ వాస్తవాన్ని వెల్లడించేందుకు ఆయన నేరుగా నీగ్రో (అప్పటికి ఇంకా వాడుకలో ఉన్న మాట)ను ప్రస్తావించారు: ఆఫ్రికా నీగ్రోలు యూరోపియన్ శ్వేతజాతీయులవలే ప్రపంచాన్ని పరిపాలించినట్టయితే స్త్రీ అందచందాలకు సంబంధించిన ప్రమాణాలు నిస్సందేహంగా భిన్నంగా ఉండేవి'. కవులు, వ్యాసకర్తలు నీగ్రో మృదువైన చర్మం గురించి సౌందర్యాత్మక పెదవులు, ముక్కు గురించి మాట్లాడేవారు'. 'నల్ల రంగులో పుట్టకపోవడమే మంచిది అన్న అభిప్రాయాలను వింటూనే నా జీవితంలో యాభై సంవత్సరాలు గడిపేశాను' అని శారద వ్యాఖ్యానించారు. 'నల్ల రంగులో ఉండే స్త్రీలు ఎలా వ్యాకులత, ఆత్మన్యూనతా భావంతో పెరుగుతారో' లోహియా మనకు గుర్తుచేశారు. ఒక సర్వవ్యాపక వాస్తవాన్ని గుర్తించేందుకు వారు చెప్పిన విషయాలు మనకు తోడ్పడుతాయి. సమాజంలో ప్రబలంగా ఉన్న అభిరుచులకు మార్కెట్‌లే మంచి కొలమానాలు. ముఖ్యంగా వివాహ వేడుకలకు సంబంధించిన వస్త్రాలు, ఆభరణాలుబీ అందాన్ని ఇనుమడించే ఉత్పత్తుల మార్కెట్లు అందుకు నిదర్శనాలు. భారతదేశ చర్మ సౌందర్య ఉత్పత్తులలో సగం స్కిన్ %-%వైట్నెర్సే కావడం గమనార్హం. వీటి విలువ వార్షికంగా 35 నుంచి 40 వేల కోట్ల రూపాయల మేరకు ఉంటుంది. ఇది ఏటా 6శాతం చొప్పున పెరుగుతుంది. అందంగా ఉన్నది ఏదైనా ఒక సానుకూలతను సంతరించుకుంటున్నది. నల్లదనానికి అన్నీ విరుద్ధాలే. నలుపుపై దురభిప్రాయాలు మన ప్రజాసంస్కృతిలో పూర్తిగా ఇంకిపోయి ఉన్నాయి.

# పంతం నెగ్గించుకున్న ఎన్డీయే



ఎవరు ఎంతగా వ్యతిరేకించినా వక్ఫ్ సవరణ బిల్లు చట్టంగా మారబోతోంది. అంతా సవ్యంగా ఉన్నప్పుడు ఎవరైనా స్వోత్కర్షలకు పోవచ్చు. కానీ క్లిష్ట సమయాలే ఎవరేమిటన్నది నిగ్గుదేలుస్తాయి. బిల్లు పార్లమెంటులో గట్టెక్కడం మాట అటుంచి టీడీపీ ఇన్నాళ్లుగా వేస్తున్న సెక్యులర్ వేషాలకు తెరపడింది. టీడీపీ, జేడీ(యూ)ల మద్దతు లేనిదే కేంద్రంలో ప్రభుత్వాన్నే నడపటం సాధ్యం కాని దీనస్థితిలోవున్న ఎన్డీయే సర్కారు... ఇప్పుడు వక్ఫ్ బిల్లుపై సునాయాసంగా తన పంతం నెగ్గించుకోవటం ఎలా సాధ్యమైందో అందరికీ తేటతెల్లమైంది. వీరితోపాటు మొదట వీరావేశంతో మాట్లాడిన ఒడిశాకు చెందిన బీజేడీ ఆఖరి నిమిషంలో స్వరం మార్చి పార్టీ ఎంపీలకు స్వేచ్ఛనిస్తున్నట్టు ప్రకటించటం ప్రభుత్వానికి కలిసొచ్చింది. నిరుడు ఆగస్టులో ఈ బిల్లు ప్రవేశపెట్టి ఆదరా బాదరాగా ఆమోదింపజేసుకోవాలని ప్రభుత్వం తహతహలాడినా విపక్షాలు తీవ్రంగా ప్రతిఘటించటంతో దీన్ని సంయుక్త పార్లమెంటరీ సంఘం (జేపీసీ) పరిశీలనకు పంపక తప్పలేదు. ఎన్డీయే సర్కారు ఏర్పాటైన పదేళ్లలో ఒక బిల్లు జేపీసీకి వెళ్లటం అదే ప్రథమం. రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల అనంతరం పెరిగిన బలం వల్లనైతేనేమి, ఏపీకి చెందిన కొందరు దిగజారుడు ఎంపీలతో రాజీనామాలు చేయించటం వల్లనైతేనేమి అప్పటితో పోలిస్తే ఇప్పుడు రాజ్యసభలో ఎన్డీయే బలం పెరిగింది. అందుకే వక్ఫ్ బిల్లు సునాయాసంగా గట్టెక్కుతుందని అధికారపక్షం నిర్ణయానికొచ్చింది. వక్ఫ్ ఆస్తులకు సంబంధించి సమస్యలు లేవని ఎవరూ అనరు. ఎన్నడో 1954లో వచ్చిన తొలి వక్ఫ్ చట్టం అవసరాలకు అనుగుణంగా లేదన్న ఉద్దేశంతో 1995లో దాని స్థానంలో మరో చట్టం తీసుకొచ్చారు. 2013లో సవరణలు చేశారు. అయినా మరిన్ని చర్యలు తీసుకోవాల్సిన అవసరం వున్నదని చాలామంది అభిప్రాయపడుతున్నారు. వక్ఫ్‌కు సంబంధించిన ఆస్తుల్లో దాదాపు సగంవరకూ వాటి యాజమాన్యం లేదా నిర్వహణకు సంబంధించి సమస్యలున్నాయి. అవినీతి ఉన్నదనీ, అక్రమాలు చోటుచేసుకుంటున్నాయనీ ఆరోపణలు రావటం కూడా వాస్తవం. పారదర్శకత పాటించటంలేదన్న విమర్శ కూడా ఉంది. వీటిని సరిదిద్దాలంటే ముస్లిం పండితులతో, నిపుణులతో, ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు వంటి సంస్థలతో మాట్లాడాలి. ఎలావుంటే బాగుంటుందన్న అంశంలో సూచనలూ, సలహాలూ తీసుకోవాలి. కానీ ఇవేమీ చేయకుండా బిల్లు తీసుకురావటంతో ముస్లిం వర్గాల్లో సంశయాలకు అవకాశం ఏర్పడింది. ముస్లింల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకునే ఈ బిల్లు తీసుకొచ్చినట్టు ప్రభుత్వం చెప్పటం బాగానేవున్నా ఆచరణ అందుకు విరుద్ధంగా ఉంది. బుజ్జగింపు ధోరణితో, ఓటుబ్యాంకు రాజకీయాలపై దృష్టితోనే బిల్లును వ్యతిరేకిస్తున్నారని విపక్షాలపై ఆరోపణలు చేస్తున్న ప్రభుత్వం తాను చేసిందేమిటో ఆలోచించిందా? నిజంగా చిత్తశుద్ధి వుంటే బిల్లు రూపకల్పనకు ముందు ఆ వర్గాలతో చర్చించటానికి అభ్యంతరమేమిటి? ముస్లిమేతరులకు వక్ఫ్ బోర్డులు, కౌన్సిళ్లలో స్థానం ఎందుకు కల్పించారన్న విషయమై ప్రభుత్వం ఇచ్చిన సంజా యిషీ ఏమాత్రం సంతృప్తికరంగా లేదు. మసీదుల నిర్వహణ లేదా మతపరమైన ఇతర అంశాలకు సంబంధించి వక్ఫ్ కౌన్సిళ్లు జోక్యం చేసుకోబోవని, కేవలం వక్ఫ్ ఆస్తుల వ్యవహారాలనే చూస్తాయని కేంద్రమంత్రులు అమిత్ షా, కిరణ్ రిజుజు చెబుతున్నారు. కానీ మౌలికంగా వక్ఫ్ ఆస్తి అంటే సంపన్న ముస్లింలు భక్తిభావనతో మతపరమైన అవసరాల కోసం, ఆ వర్గాల అభ్యున్నతి కోసం దానం చేసే ఆస్తి. అటువంటప్పుడు ఆ ఆస్తుల నిర్వహణలో అన్యులకు చోటీయటం అసమంజసం కాదా? ఇతర మతాలకు సంబంధించిన ధార్మిక ఆస్తుల నిర్వహణలో కూడా ముస్లింలకు అవకాశం ఇస్తారా? ఒకవేళ అలా ఇచ్చినా అందుకు ఆ మతస్తులు అంగీకరిస్తారా? ఇంతకాలం ముస్లిమేతరులు సైతం తమ ఆస్తిని కారుణ్య భావనతో వక్ఫ్‌కు ఇవ్వొచ్చన్న నిబంధన ఉండేది. కానీ తాజా సవరణ ప్రకారం అయిదేళ్లపాటు ఇస్లామ్‌ను ఆచరిస్తేనే అందుకు అర్హత వస్తుంది. అయితే ఇస్లామ్ ఆచరణే మిటో బిల్లు వివరించలేదు. 2013లో ఆ మరుసటి సంవత్సరం జరిగే లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో వుంచుకుని ఆదరా బాదరాగా వక్ఫ్ చట్టానికి అప్పటి యూపీఏ ప్రభుత్వం సవరణలు తెచ్చిందని, అందువల్ల ఒక్క ఢిల్లీలోనే అనేక ఆస్తులు వక్ఫ్ ఆస్తులుగా మారాయని ప్రభుత్వం చెబుతున్నది. కానీ ఆ సవరణలను నాటి బీజేపీ నేతలు ఎల్‌కే అద్వానీ, సుష్మాస్వరాజ్ సమర్థించారు. సవరణలు పార్లమెంటు ఏకగ్రీవంగా ఆమోదించటంలో తోడ్పడ్డారు. వక్ఫ్ బిల్లు తీసుకొచ్చిన ఉద్దేశంపై దేశవ్యాప్తంగావున్న 20 కోట్లమంది ముస్లింలలో ఎన్నో సంశయాలున్నాయి. బిల్లులోని నిబంధనలు ఆ సంశయాలను మరింత పెంచేవిగా ఉన్నాయి. వక్ఫ్ ఆస్తుల్ని ఆర్నెల్లలోపు డేటా బేస్‌లో నమోదు చేయనిపక్షంలో వాటికి సంబంధించిన వివాదాలపై న్యాయస్థానాల మెట్లెక్కటం అసాధ్యమని బిల్లు చెప్పటం సమంజసంగా అనిపించదు. వివాదంలో పడిన వక్ఫ్ ఆస్తులపై ప్రభుత్వ ఉన్నతాధికారి నిర్ణయం అంతిమం కావటం కూడా సమస్యాత్మకం. ఏ ఉన్నతాధికారైనా ప్రభుత్వ ప్రయోజనాలకు విరుద్ధంగా నిర్ణయం తీసుకోవటం సాధ్యమేనా? ఇది అనుమానాలు రేకెత్తించే అవకాశం లేదా? మొత్తానికి తెలుగుదేశం వంటి పక్షాలు బిల్లుకు ఓటేసి, ఆపైన సవరణలు తీసుకొచ్చామంటూ లీకులిస్తూ, తమ సవరణలతో బిల్లు పకడ్బందీగా వచ్చింద నడం హాస్యాస్పదం. అందులోని డొల్లతనం ఏమిటో ఈ నిబంధనలే చెబుతున్నాయి. క్లిష్ట సమయాల్లో తటస్థత వహించటం ద్రోహంతో సమానం. తటస్థత మాట అటుంచి నిస్సంకోచంగా బిల్లును సమర్థించి టీడీపీ తన నైజాన్ని బయట పెట్టుకుంది. ఇందుకు మూల్యం చెల్లించక తప్పదు.

# ఏది సురక్షిత ప్రగతి బాట?

ఏ దేశమైనా తన ప్రజల ఆకాంక్షలు, అభిరుచులు, అభివృద్ధి ప్రణాళికలను బట్టి ఎటువంటి ఆర్థిక వ్యవస్థను అనుసరించాలన్నది ఎంపిక చేసుకుంటుంది. సామ్యవాద, పెట్టుబడిదారీ, మిశ్రమ ఆర్థిక వ్యవస్థల్లో దేన్ని ఎంచుకున్నా... ఎంత శ్రద్ధగా, ఎంత నిజాయతీగా అమలు చేస్తారన్నదే కీలకం. ఏ దేశమైనా తన ప్రజల ఆకాంక్షలు, అభిరుచులు, అభివృద్ధి ప్రణాళికలను బట్టి ఎటువంటి ఆర్థిక వ్యవస్థను అనుసరించాలన్నది ఎంపిక చేసుకుంటుంది. సామ్యవాద, పెట్టుబడిదారీ, మిశ్రమ ఆర్థిక వ్యవస్థల్లో దేన్ని ఎంచుకున్నా... ఎంత శ్రద్ధగా, ఎంత నిజాయతీగా అమలు చేస్తారన్నదే కీలకం. ఈ కోవలో ఇటీవల కొత్తగా 'పురోగమన పెట్టుబడిదారీ విధానం'పై ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. ఒక దేశం అభివృద్ధి చెందడానికీ, ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలను అందించడానికీ ఏది సరైన ఆర్థిక వ్యవస్థనే చర్చ- అర్థశాస్త్ర ఆవిర్భావ కాలం నుంచీ కొనసాగుతున్నదే. ఆ క్రమంలో అనేక సిద్ధాంతాలు, భావజాలాలపై వాదోపవాదాలు జరిగాయి. చివరికి సామ్యవాద లేదా కమ్యూనిస్ట్, పెట్టుబడిదారీ, మిశ్రమ ఆర్థిక వ్యవస్థలు తెరపైకి వచ్చాయి. వీటిలో తమకు ఏది సరిపోతుందన్నది ఏ దేశానికాదేశం ఎంపిక చేసుకోవాల్సిందే. మనిషి స్వతహాగా స్వేచ్ఛాజీవి. అతడి అవసరాలు, సౌకర్యాలు, విలాసాలకు అంతుండదు. వాటిని తీర్చే ప్రకృతి వనరులేమో పరిమితంగానే ఉన్నాయి. ఈ వనరులను సమర్థంగా ఉపయోగించడమెలాగో అర్థశాస్త్రం చెబితే... వీటిపై అజమాయిషీ, ఆధిపత్యం ఎవరికి ఉండాలనేది మాత్రం ఎంపిక చేసుకున్న ఆర్థిక వ్యవస్థ నిర్దేశిస్తుంది.

మారుతున్న ధోరణులు

చరిత్రను పరికిస్తే, గణతంత్ర రాజ్యంగా మొదలైన ఆర్థిక వ్యవస్థలు క్రమంగా పెట్టుబడిదారీ రూపాన్ని సంతరించుకోవడం... పలు శాఖలుగా విస్తరించి, మళ్లీ ఏకీకృతమై సామ్యవాద లేదా కమ్యూనిజంవైపు మళ్లడం కనిపిస్తుంది. 1922లో 15 దేశాలు కలిసి సోవియట్ యూనియన్‌గా ఏర్పడ్డాయి. అది 1991లో విచ్ఛిన్నమైపోయినా, భాగస్వామ్య దేశాలేవీ సామ్యవాద భావజాలాన్ని విడనాడలేదు. ఇండియా మిశ్రమ ఆర్థిక వ్యవస్థను అనుసరిస్తున్నప్పటికీ, అందులో సామ్యవాదంపాళ్లే ఎక్కువ. రాజ్యాంగ పీఠికలోనే తనది సామ్యవాద సమాజమని సగర్వంగా ప్రకటించుకుంది భారత్. తదనుగుణంగా స్వాతంత్ర్యం సిద్ధించిన తొలినాళ్లలోనే ప్రభుత్వ రంగాన్ని బలోపేతం చేసేందుకు అనేక చర్యలు తీసుకుంది. ప్రధానంగా రైల్వేలో పెద్దయెత్తున పెట్టుబడులు పెట్టడం, బహుళార్థక సాధక ప్రాజెక్టులు, ఉక్కు కర్మాగారాల నిర్మాణం చేపట్టడంతో పాటు బ్యాంకుల జాతీయీకరణ వంటి కార్యక్రమాలను అమలుచేసింది. అయితే, 1990 దశకంలో ఆర్థిక మాంద్యం తలెత్తడంతో ఇండియా సరళీకృత విధానాలవైపు మళ్లింది. దాంతో పెట్టుబడిదారీ ధోరణులు ప్రబలమయ్యాయి. సామ్యవాద భావజాలానికి ప్రాతిపదికగా చెప్పుకొనే సమాన అవకాశాలు, జీవన ప్రమాణాల పెంపు, అట్టడుగువర్గాల అభ్యున్నతి, ఆర్థిక వికేంద్రీకరణ వంటివి నామమాత్రమే అయ్యాయి.



బ్రిటన్ ఆర్థిక పతనం...

నిజానికి పెట్టుబడిదారీ వ్యవస్థకు 'లెసెజ్ ఫెయిర్' అనే భావన నాంది పలికింది. 'ప్రజలు ఏ పని చేయాలనుకుంటే, ఆ పని చేసుకునే స్వేచ్ఛ వారికి ఉండాలి. ఆర్థిక కార్యకలాపాల్లో ప్రభుత్వ జోక్యం ఉండకూడదు' అనేది దీనికి ప్రాతిపదిక. 18వ శతాబ్దంలో ఫ్రెంచ్ ఆర్థికవేత్తలు కొందరు ఈ సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. ఆడమ్ స్మిత్ 1776లో ప్రచురించిన 'ద వెల్త్ ఆఫ్ నేషన్స్' గ్రంథంతో ఇది మరింత బలపడింది. జాన్ స్టువర్ట్ మిల్ వంటి ఆర్థిక శాస్త్రవేత్తల రచనలూ తోడయ్యాయి. సరిగ్గా ఆ కాలంలోనే పారిశ్రామిక విప్లవం జోరందుకోవడంతో కాపిటలిస్ట్ భావన మరింతగా బలపడసాగింది. కానీ, ఆచరణలో ఇబ్బందులు, మాంద్యం వంటి పరిస్థితులు తలెత్తడంతో పూర్తి ఆర్థిక స్వేచ్ఛ(లెసెజ్ ఫెయిర్) నుంచి నయా ఉదారవాదం(నియోలిబరలిజం) వైపు మళ్లడం ఆరంభమైంది. దీని ఆధారంగా పలు రంగాలూ పరిశ్రమలపై ప్రభుత్వ నియంత్రణను ఎత్తేయడం, సడలించడం వంటి చర్యలు చేపట్టిన ఆర్థిక వ్యవస్థలు ఆ తరవాత అస్తవ్యస్తమయ్యాయి. బ్రిటన్ ఆర్థిక పతనమే అందుకు ఉదాహరణ. కొన్ని ఐరోపా దేశాల ఆర్థిక పరిస్థితి లాటిన్ అమెరికా దేశాల స్థాయికి పడిపోయిందంటే ఆశ్చర్యం కలగకమానదు!

ఆదర్శవంతమైన వ్యవస్థ కోసం...

ప్రపంచ బ్యాంక్ ముఖ్య ఆర్థికవేత్తగా పనిచేసి, 2001లో అర్థశాస్త్రంలో నోబెల్ బహుమతి పొందిన జోసెఫ్ స్టిగ్లిజ్ ఇటీవల ఒక కొత్త భావనను ఆవిష్కరించారు. అదే పురోగమన పెట్టుబడిదారీ వ్యవస్థ(ప్రొగ్రెసివ్ కాపిటలిజమ్). స్టిగ్లిజ్ ఉద్దేశంలో పూర్తిస్థాయిలో అనుసరించే పెట్టుబడిదారీ విధానంగానీ, నయా ఉదారవాదంగానీ సమాజానికి మేలు చేయవు. సంస్థలు, వ్యవస్థలు, సమాజం మారుతూనే ఉంటాయి కాబట్టి, అందుకు అనుగుణంగా నూతన వ్యవస్థలను రూపొందించుకోవాలి. అప్పుడే, నిరంతరం నేర్చుకునే సమాజం(లెర్నింగ్ సొసైటీ) ఏర్పడుతుంది. దీన్ని పురోగమన పెట్టుబడిదారీ వ్యవస్థకు మొదటి మెట్టుగా భావించవచ్చు. ఇక ఆర్థిక వ్యవస్థను సాధ్యమైనంత వరకు వికేంద్రీకరించాలి. నేటి కాలంలో కేంద్రీకృత విధానాల ద్వారా వ్యవస్థలను నడపడం సాధ్యంకాదు. అదేవిధంగా, ఆర్థిక వ్యవస్థలో అంతర్భాగాలైన విద్య, వైద్యం, సామాజిక భద్రత వంటి రంగాలను లాభాపేక్షతో నడపలేం. వీటితో పాటు పరిశోధనలు, శాస్త్ర సాంకేతిక అభివృద్ధిపై ప్రభుత్వ, ప్రైవేటు రంగాలు రెండూ దృష్టి సారించాలి. ఆర్థిక శక్తి ఏ కొద్దిమంది వ్యక్తులు, సంస్థల చేతుల్లోనే కేంద్రీకృతం కాకుండా చూడాలి. మరోవైపు, ఆర్థిక వ్యవస్థను మరింతగా సంస్కరణల బాట పట్టించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి. ఇందులో భాగంగా కార్మికుల హక్కులు, సంక్షేమానికి పెద్దపీట వేయాలి. వినియోగదారుల హక్కుల పరిరక్షణ, వాటాదారుల ప్రయోజనాలు, జనజీవన స్థితిగతుల మెరుగుదల, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకోవాలి. పురోగమన ఆర్థిక వ్యవస్థలో పౌరసమాజ పాత్ర కీలకమవుతుంది. వ్యవస్థ గాడి తప్పుతున్నప్పుడు స్వచ్ఛంద సంస్థలు, సహకార సంఘాలు వంటివి ప్రభుత్వాలను హెచ్చరించే బాధ్యత చేపట్టాలి. ఇప్పటికే మనం సుందర్‌లాల్ బహుగుణ చేపట్టిన చిప్కో ఉద్యమం, మేధాపాట్కర్ సారథ్యం వహించిన నర్మదా బచావో ఆందోళన్, అన్నాహజారే చేపట్టిన అవినీతికి వ్యతిరేక ఉద్యమం వంటివి చూశాం. పెట్టుబడిదారీ వ్యవస్థ కేవలం 'ధనస్వామ్యం'గానే మిగిలిపోకూడదు. అందులో స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు, సమాన హక్కులు ఉండేలా చూడాలి. అప్పుడే సమాజం సురక్షితమైన ప్రగతిబాటలో పయనిస్తుంది.

# ప్రమాదంలో భారత పెట్టుబడులు

దక్షిణ సూడాన్‌లో మరోసారి అంతర్యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. ఇది భారత్‌కు ఆందోళన కలిగించే పరిణామం. ఈ సంక్షోభం ఆ దేశ ఇంధన రంగంలో ఇండియా పెట్టుబడులకు ముప్పుగా పరిణమిస్తోంది. ఆఫ్రికా ఖండంలో మనదేశ ఆర్థిక, దౌత్య, భద్రతా సమీకరణాలకు గొడ్డలిపెట్టుగా మారనుంది. దక్షిణ సూడాన్‌లో మరోసారి అంతర్యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. ఇది భారత్‌కు ఆందోళన కలిగించే పరిణామం. ఈ సంక్షోభం ఆ దేశ ఇంధన రంగంలో ఇండియా పెట్టుబడులకు ముప్పుగా పరిణమిస్తోంది. ఆఫ్రికా ఖండంలో మనదేశ ఆర్థిక, దౌత్య, భద్రతా సమీకరణాలకు గొడ్డలిపెట్టుగా మారనుంది. దక్షిణ సూడాన్‌ను హింసాత్మక ఘటనలు, రాజకీయ సంక్షోభం అరాచక పరిస్థితుల్లోకి నెట్టివేస్తున్నాయి. ఫలితంగా, భారత్ చమురు మార్కెట్‌లో ఒడుదొడుకులు ఎదుర్కోవాల్సి రావచ్చు. ఆఫ్రికా ఖండంలో మన దేశ వ్యూహాత్మక ప్రాధాన్యాల దృష్ట్యా శాంతిస్థాపన కార్యకలాపాల్లో భాగం పంచుకుని భారత సైనికుల ప్రాణాలను పణంగా పెట్టక తప్పని పరిస్థితి తలెత్తుతోంది. 2018లో కుదిరిన శాంతి ఒప్పందం కారణంగా లభించిన ప్రయోజనాలను తాజా సంఘర్షణ తుడిచి పెట్టేయనుందని దక్షిణ సూడాన్‌లో ఐక్యరాజ్య సమితి మిషన్ అధినేత నికొలాస్ హేసన్ అన్నారు. ఈ సంక్షోభం దక్షిణ సూడాన్‌నే కాకుండా మొత్తం ఆఫ్రికా ప్రాంతాన్ని అతలాకుతలం చేయనుంది.

నిత్య ఘర్షణలకు నిలయం

సూడాన్ నుంచి 2011లో విడిపోయిన దక్షిణ సూడాన్ ప్రపంచంలో అతిపిన్న వయసున్న దేశం. ఆవిర్భవించిన నాటి నుంచీ ఈ దేశం అస్థిరత, నిత్య సంఘర్షణలకు నెలవుగా మారింది. 2013లో దేశాధ్యక్షుడు సాల్వా కీయిర్ పట్ల విధేయత కలిగిన ప్రభుత్వ సైనిక బలగాలకూ, మాజీ ఉపాధ్యక్షుడు రియెక్ మచార్‌కు మద్దతు తెలుపుతున్న మిలీషియాలకూ మధ్య యుద్ధం మొదలైంది. దేశంలోని విభిన్న తెగల మధ్య యుద్ధంగా మారిన ఈ సంక్షోభం 2018లో ఇరువర్గాలకూ మధ్య శాంతి ఒప్పందం కుదిరేదాకా కొనసాగింది. ఇది కొంతవరకూ సుస్థిరతను పునరుద్ధరించినా, ఒప్పందం అమలులో లోపాలు, రాజకీయ విభేదాలు ఉద్రిక్తతల కుంపటిని రగులుతూనే ఉండేలా చేశాయి. కిందటి నెలలో ఎగువ నైల్ రాష్ట్రంలోని నాసిర్‌లో ఉన్న సైనిక పటాలంపై వైట్ ఆర్మీ అనే మిలీషియాకు చెందిన మిలిటెంట్లు దాడి చేయడం తాజా సంక్షోభానికి కారణమైంది. దీనికి ప్రతిగా ప్రభుత్వ బలగాలు వైమానిక దాడులు ప్రారంభించాయి. పౌరులపై విచక్షణా రహితంగా సాగిన దాడులు అసంఖ్యాక మరణాలకు, ఎంతోమంది గాయాల పాలవ్వడానికి కారణమయ్యాయి. తాజా సంక్షోభంతో ఇప్పటికే 63 వేల మంది నిరాశ్రయులయ్యారు. దేశంలో రాజకీయ ఉద్రిక్తతలూ పెరుగుతున్నాయి. ఆఫ్రికన్ యూనియన్, అంతర ప్రభుత్వ అభివృద్ధి ప్రాధికార సంస్థ, ఐరాస దక్షిణ సూడాన్ మిషన్‌లు శాంతిస్థాపనకుచేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. దక్షిణ సూడాన్‌లో నెలకొన్న తాజా పరిణామాలపై భారత్ ఆందోళన చెందుతోంది. ఐరాస శాంతిస్థాపక బలగాలకు మనదేశం సైనికసాయం అందిస్తోంది. దక్షిణ సూడాన్‌లో సైనిక చర్యల్లో పాల్గొంటున్న ఐరాస మిషన్‌కు అత్యధికంగా బలగాలు అందిస్తున్న దేశాల్లో భారత్ రెండో స్థానంలో ఉంది. ఆఫ్రికాలో భారత్ విద్యుత్, ఆర్థిక రంగాల్లో విశేష కృషి చేస్తోంది. మనదేశానికి చెందిన ఓఎన్‌జీసీ విదేశ్ సంస్థ సూడాన్, దక్షిణ సూడాన్ దేశాల్లో పెట్రో రంగంలో 2003 నుంచి ఇంతవరకు దాదాపు 200 కోట్ల డాలర్ల పెట్టుబడులు పెట్టింది. భారతీయులు మెజారిటీ వాటా కలిగిన కొన్ని కంపెనీలు దక్షిణ సూడాన్‌లో ఉన్నాయి. ఈ సంస్థలు హోటల్, నిర్మాణ పరిశ్రమ, బోరుబావులు, ముద్రణ, రిటైయిల్ వ్యాపారం, చమురు సంబంధ రంగాల్లో సేవలు అందిస్తున్నాయి. దక్షిణ సూడాన్ నుంచి ఇండియా చమురు, కలప దిగుమతి చేసుకుంటోందని విదేశాంగ శాఖ వెల్లడించింది.



వ్యూహమే కీలకం

భారత్ దక్షిణ సూడాన్‌కు వినిమయ, గృహావసర వస్తువులు, ఆహార పదార్థాలు, ఔషధాలు, ద్విచక్ర వాహనాలు, త్రిచక్ర వాహనాలు వంటివి ఎగుమతి చేస్తోంది. ఈ వాణిజ్యం ప్రత్యక్షంగా కాకుండా ఉగాండా, కెన్యా, యూఏఈ వంటి దేశాల మధ్యవర్తిత్వంతో సాగుతోంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో భారత్, దక్షిణ సూడాన్‌ల మధ్య 41.84 మిలియన్ డాలర్ల వాణిజ్యం జరిగింది. ప్రస్తుత సంక్షోభంలో ఓఎన్‌జీసీ విదేశ్ సంస్థ ఆ దేశంలో పెట్టిన పెట్టుబడులకు ముప్పు తలెత్తింది. దక్షిణ సూడాన్ మరోసారి అంతర్యుద్ధానికి అతి చేరువలో ఉంది. ఇది ఆ దేశానికే కాకుండా, తూర్పు ఆఫ్రికా ప్రాంతం మొత్తానికీ అంతగా శ్రేయస్కరం కాదు. దక్షిణ సూడాన్ చుట్టూ భూమే ఉండటంతో చమురు రవాణా చేయాలంటే పైప్‌లైన్‌ల ద్వారా సూడాన్ రేవులకు చేర్చాల్సిందే. ఇది అత్యంత సమస్యాత్మకంగా పరిణమించింది. ఇలాంటి పరిస్థితుల్లో ఈ వ్యవహారాన్ని చక్కదిద్దడంలో భారత్ ఎలాంటి వ్యూహాన్ని అనుసరించబోతోందో చూడాలి.

## విద్యార్థిని ఆప్యాయంగా పలకరించిన హరీష్...

-పరీక్షలు బాగా రాశావా?

-ఎన్ని మార్కులు వస్తాయి! తదుపరి ఎక్కడ చదువుతావు?

-నీవు ఏమి కావాలనుకున్నావు?

-విద్యార్థులను ఆప్యాయంగా పలకరింపు.



ధర్మవరం రూరల్ : ధర్మవరం పట్టణంలో బృందావనం సమీపాన ఉన్న విద్యార్థులను చూసి బిజెపి మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ అటువైపు వెళుతుండగా విద్యార్థులను చూసి వారితో కాసేపు ఆప్యాయంగా ముచ్చటించారు. విద్యార్థుల దగ్గరికి వచ్చి నీవు ఏమి చదువుతున్నావు? అని అడుగగా విద్యార్థి 10 పరీక్షలు రాశాను అని సమాధానం ఇవ్వగ, బాగా వ్రాసావా, ఎన్ని మార్కులు వస్తాయి, భవిష్యత్తులో ఏమి కావాలనుకున్నావు అని పలకరించి విద్యార్థితో కొన్ని చిలిపి ప్రశ్నలు అడగగా ఆ విద్యార్థి ఎంతో సంబరంగా సమాధానం ఇవ్వడంతో అక్కడ ఉన్న బిజెపి నాయకులు ఒక్కసారిగా ఆశ్చర్యచికితులయ్యారు. అనంతరం నవ్వుతూ విద్యార్థులకు శుభాకాంక్షలు చెప్పి అటు నుంచి నాయకులతో కలిసి వెళ్లారు.

## గొట్లూరు ఆంజనేయస్వామి ఆలయానికి ధర్మకర్త ఎంపిక.



ధర్మవరం : ధర్మవరంమండల పరిధిలోని గొట్లూరు ఆంజనేయస్వామి ఆలయమునకు ఆలయ ధర్మకర్తగా కే. వీర నారప్పను ఎన్డీఏ కూటమి నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఏకగ్రీవ ఎంపిక పాత ఆలయ కమిటీతో సమావేశమై ,గ్రామస్తుల ఆమోదం మేరకు నూతన ఆలయ కమిటీని ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు. అనంతరం వీర నారప్ప బాధ్యతలను స్వీకరించారు. తదుపరి వారు మాట్లాడుతూ వచ్చే శ్రీరామనవమి వేడుకలను, ఉట్లమాను పరుషను గ్రామస్తుల సహకారంతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఆలయ ధర్మకర్తలు టిడిపి సీనియర్ నాయకులు గొట్లూరు శ్రీనివాసులు ,నాయకులు అమరేంద్ర, బిజెపి మండల కన్వీనర్ గోట్లూరు చంద్ర, తదితరులు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.

## నిత్యం రోగులకు సేవ చేస్తున్న సత్య సాయి సేవాసమితిభక్తులు. కన్వీనర్ నామా ప్రసాద్



ధర్మవరం. :మానవులకు చేసే సేవ దైవ సేవతో సమానమని శ్రీ సత్య సాయి సేవా సమితి కన్వీనర్ నామా ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని 380 మంది రోగులకు, సహాయకులకు భోజనపు ప్యాకెట్లను, వాటర్ ప్యాకెట్లను వైద్యులు, సిస్టర్ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం నామా ప్రసాద్ మాట్లాడుతూ నేటి ఈ అన్నదాన సేవా కార్యక్రమానికి దాతలుగా కీర్తిశేషులు దాసరి తులుసమ్మా, వెంకటస్వామి వారు నిర్వహించడం పట్ల ఆ కుటుంబానికి కృతజ్ఞతలు తెలియజేశారు. దాతల సహాయ సహకారములతోనే ఇటువంటి సేవా కార్యక్రమాలను గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామని, పుట్టపర్తి బాబా ఆశీస్సులతో భక్తాదులు కూడా పలు సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు వారి తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ మాధవి మాట్లాడుతూ శ్రీ సత్యసాయి సేవా సమితి చేస్తున్న ఇటువంటి సేవా కార్యక్రమాలు రోగులకు వరంలాగా మారాయి, ఎంతోమందికు స్ఫూర్తిని ఇస్తున్నాయని తెలిపారు. తదుపరి ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, రోగులు తరఫున శ్రీ సత్య సాయి సేవా సమితి వారికి ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 27 మంది సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన లాయర్ మూర్తికి సిపిఐ సన్మానం.



ధర్మవరం.: పట్టణంలోని కోర్టులో గల న్యాయవాదులకు బార్ అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి. ఎన్నికల్లో ప్రస్తుత లాయర్ డిఎల్ఎన్ మూర్తి ప్రధాన కార్య దర్శిగా ఎంపిక కావడం పట్ల సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు, సిపిఐ పట్టణ కార్యదర్శి రవికుమార్, సహాయ కార్యదర్శి రమణ, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సకల రాజా, శ్రీధర్ తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులుగా పనిచేస్తూ ఎన్నో విజయాలను చేకూర్చడం జరిగిందన్నారు. తదుపరి లా పూర్తి చేసుకొని కోర్టులో కూడా మంచి గుర్తింపు పొందడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. డి ఎల్ ఎన్ మూర్తి మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యలపై నిరంతరం పోరాటం జరిపి పరిష్కార దిశగా తాను కృషి చేస్తానని, పేద ప్రజలకు అండగా ఉండాలని తెలిపారు.

## నిరుపేదల కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటాం. కంటి వెలుగును అందిస్తాం.

### -రోటరీ క్లబ్ అధ్యక్షుడు జయసింహ.



ధర్మవరం. : పేదలకు కంటి వెలుగులు ప్రసాదించడమే రోటరీ క్లబ్ యొక్క ప్రధాన లక్ష్యము అని అధ్యక్షుడు జయసింహ, కార్యదర్శి నాగభూషణం, కోశాధికారి సుదర్శన్ గుప్తా, క్యాంపు చైర్మన్ పుట్లూరు రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని సాంస్కృతిక మండలి లో ఈనెల 13వ తేదీన నిర్వహించబడే ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరం యొక్క కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు దాసరి నారాయణప్ప, జ్ఞాపకార్థం సతీమణి దాసరి బసమ్మ, కోడలు దాసరి లక్ష్మీదేవి, కుమారుడు దాసరి రామచంద్ర దాతృత్వంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరము రోటరీ క్లబ్, శంకర కంటి ఆసుపత్రి బెంగళూరు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ - శ్రీ సత్యసాయి జిల్లా వారి సహకారంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల లో (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) ఉదయం 7:00 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించబడునని తెలిపారు. ఉచిత వైద్య శిబిషలతోపాటు ఆపరేషన్కు ఎంపికైన వారికి ఉచిత ఆపరేషన్లు, ఉచిత రవాణా, ఉచిత వశతి, ఉచిత భోజనం, ఉచితంగా అద్దాలను కూడా పంపిణీ చేస్తామని తెలిపారు. శిబిరానికి వచ్చువారు రేషన్ కార్డు లేదా ఓటర్ గుర్తింపు కార్డులలో ఏదైనా రెండు జిరాక్స్ కాపీలు మూడు ఫోటోలు తప్పకుండా తీసుకొని రావాలని తెలిపారు. బిపి ,షుగర్ ఉన్నవారు పరీక్షలు నిర్వహించుకొని తగ్గించుకొని రావాలని తెలిపారు. కంటి నిపుణుల సలహాలతో కళ్ళలలో ఉచిత లెన్స్ కూడా అమర్చబడునని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని పట్టణ ,గ్రామీణ ప్రాంతాలలో గల కంటి సమస్య ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేంద్ర రెడ్డి, సత్రశాల ప్రసన్నకుమార్, కొండయ్య, దాత దాసరి రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మహిళల జీవన ప్రమాణాలను పెంపొందించడమే లక్ష్యం

రాష్ట్ర సెర్ప్ సీఈఓ కరుణ వాకటి,

గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు తలసరి ఆదాయం పెంచేలా చర్యలు

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,

రాష్ట్రంలో ఫ్లిప్ కార్ట్ మరియు సెర్ప్ ఆధ్వర్యంలో అనంతపురంలో తొలి వర్క్ షాప్



అనంతపురం, : మహిళల జీవన ప్రమాణాలను పెంపొందించడమే లక్ష్యమని రాష్ట్ర సెర్ప్ సీఈఓ కరుణ వాకటి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం నగరంలోని అలెగ్జాండర్ హెూటల్ లో విలువ ఆధారిత మార్కెటింగ్ ( వాల్యూ చేంజ్ డెవలప్మెంట్ అండ్ మార్కెటింగ్ ఇంటర్వెన్షన్) పై రాష్ట్రస్థాయి వర్క్ షాప్ ను నిర్వహించగా, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి రాష్ట్ర సెర్ప్ సీఈఓ కరుణ వాకటి, ఐ.ఏ.ఎస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర సెర్ప్ సీఈఓ కరుణ వాకటి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళల జీవన ప్రమాణాలను పెంపొందించడమే లక్ష్యంగా ఫ్లిప్ కార్ట్ మరియు సెర్ప్ ఆధ్వర్యంలో ఎంఓయూ కుదుర్చుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముందుకు వచ్చినందుకు ఫ్లిప్కార్ట్ బృందానికి ధన్యవాదాలు తెలిపారు. కందులు, వేరుశనగ, బియ్యం, చిరుధాన్యాలు, తదితర పంటలలో రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు పిడిలు, డిపిఎంలు, అత్యంత ప్రముఖ పాత్ర పోషించాలన్నారు. రైతుల పండించే పంటలలో నాణ్యత చాలా ముఖ్యమన్నారు. మార్కెట్తో అనుసంధానించబడిన ఉత్పత్తిదారుల సమూహాలను స్థాపించడానికి అట్టడుగు వ్యవసాయ వర్గాల నుండి గ్రామీణ మహిళల ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం కృషి చేస్తోందన్నారు. వాల్యూ చైన్ డెవలప్మెంట్ (వేరుశెనగ, బెంగాల్ గ్రాము, మొక్కజొన్న మరియు మినుములు) మార్కెటింగ్ ఇంటర్వెన్షన్పై ఫ్లిప్కార్ట్ భాగస్వామి) సహకారంతో 4 ఏప్రిల్ 2025న పైలట్ ప్రాతిపదికన అనంతపురం, శ్రీ సత్యసాయి, కడప, కర్నూలు, నంద్యాల జిల్లాలకు సంబంధించి ఒక రోజు రాష్ట్ర స్థాయి వర్క్షాప్ నిర్వహించబడుతోందన్నారు. దీనిని రైతులంతా ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, మాట్లాడుతూ అనంతపురం నగరంలోని అలెగ్జాండర్ హెూటల్లో రీజినల్ లెవెల్ వర్క్ షాప్ సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతపురం జిల్లా కేంద్రంగా నిర్వహించిన ఈ వర్క్ షాప్ లో అనంతపురం, శ్రీ సత్య సాయి, కడప, కర్నూలు, నంద్యాల జిల్లాలకు చెందిన పిడీలు, డిపిఎంలు, ఏపీఎం-ఎఫ్పిఓలు, ఎఫ్పిఓ బోర్డు డైరెక్టర్స్, ఏపీఎంలు- ఎంఎస్ లు పాల్గొనడం జరిగిందన్నారు. రాష్ట్రస్థాయిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమక్షంలో ఫ్లిప్ కార్ట్ మరియు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ)ఆధ్వర్యంలో ఎంఓయు కుదుర్చుకున్నారన్నారు. అందులో భాగంగా ఐదు జిల్లాలకు సంబంధించి తొలి వర్క్ షాప్ ను నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. అనంతపురం జిల్లాలాంటి గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు తలసరి ఆదాయం పెంచే కార్యక్రమం చేపడుతున్నామన్నారు. దళారుల ఇబ్బందులు లేకుండా ప్రతి కేజీకి ఎక్కువ ధరను తీసుకొచ్చేలా మంచి ఆలోచనను రాష్ట్ర ముఖ్యమంత్రి చేశారని, తద్వారా జిల్లా కేంద్రంలో ఈ వర్క్ షాప్ ఏర్పాటుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. దీనిని విజయవంతం చేస్తూ ఈ వర్క్ షాప్ ను ప్రారంభించుకున్నామని తెలిపారు. నిర్ణీత గడువులను నిర్ణయించుకుని రాబోయే రోజుల్లో దీనిని ఎలా అమలు చేస్తామనే అంశంపై ఇందులో చర్చించడం జరుగుతుందన్నారు. భారతదేశంలో ఫ్లిప్ కార్ట్ సంస్థ రెండు రాష్ట్రాలతో ఎంవోయులు కుదుర్చుకోవడం జరిగిందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత తొలి వర్క్ షాప్ ను జిల్లాలో నిర్వహించడం శుభసూచకం అన్నారు. జిల్లా యంత్రాంగం నుంచి ఫ్లిప్ కార్ట్ వారికి సంపూర్ణ సహకారం అందించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామన్నారు. మైక్రో ఇరిగేషన్ మరియు ఉద్యాన రంగంలో అనంతపురం జిల్లా రాష్ట్రానికి రోల్ మోడల్ గా ఉందన్నారు. ఫ్లిప్ కార్ట్ లాంటి సంస్థ రైతుల ఉత్పత్తులను కొనాలంటే పంట నాణ్యత చాలా ముఖ్యమన్నారు. ఈ అంశంలో రైతులకు అధికార యంత్రాంగం పూర్తిస్థాయి సహకారం అందించాలని, రైతులకు తగు సూచనలు, సలహాలు అందజేయాలని సూచించారు.ఈ వర్క్షాప్ యొక్క లక్ష్యాలకు సంబంధించి వ్యవసాయ ఆధారిత సరుకుల కోసం వాల్యూ చైన్ డెవలప్మెంట్పై కీలకమైన సెర్ప్ జిల్లా-స్థాయి కార్యకర్తలకు దిశానిర్దేశం చేయడం, ద్వారా మార్కెటింగ్ వ్యూహాలను ప్లాన్ చేయడం మరియు అమలు చేయడంపై సాంకేతిక మార్గదర్శకత్వం అందించడం, సామూహిక మార్కెటింగ్ మరియు స్థిరమైన జీవనోపాధి అభివృద్ధిలో ఉత్తమ పద్ధతులపై జ్ఞాన-భాగస్వామ్యాన్ని సులభతరం చేయడానికి ఈ వర్క్షాప్ ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ కార్యక్రమాలపై సెర్ప్ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ పూర్తిగా వివరించారు.ఈ సందర్భంగా ఫ్లిప్ కార్ట్ కార్పొరేట్ వ్యవహారాలు అసోసియేట్ డైరెక్టర్ గిరీష్ నాయర్ మాట్లాడుతూ దేశంలో ఫ్లిప్కార్ట్ సంస్థ 20 కోట్ల రూపాయల విలువ చేసే ఉత్పత్తులను రైతుల నుండి కొనుగోలు చేయడం జరిగిందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 6 కోట్ల రూపాయల విలువైన ఉత్పత్తులను ఎఫ్పిఓల నుంచి కొనుగోలు చేయడం జరిగిందన్నారు. తమకు నాణ్యత చాలా ముఖ్యమని, ఎఫ్ఎస్ఎస్ఐ సూచించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఉత్పత్తులు ఉండాలన్నారు. మిల్లెట్స్, తదితర పంటలు తమ నిబంధనలకు అనుగుణంగా ఉంటే ఎఫ్పిఓల నుంచి కొనుగోలు చేస్తామన్నారు. ఫ్లిప్ కార్ట్ కిరాణా సోర్సింగ్ అసోసియేట్ డైరెక్టర్ ఉదయ్ రాయపరెడ్డి, ఫ్లిప్ కార్ట్ గ్రూప్ ప్రభుత్వ మరియు కార్పొరేట్ వ్యవహారాలు సీనియర్ మేనేజర్ డాక్టర్ డిపు థామస్ జాయ్ ఫ్లిప్కార్ట్ సంస్థ రైతుల నుంచి పంటలు ఎలా కొనుగోలు చేస్తారు, గ్రేడింగ్, నాణ్యత, తదితర అంశాల గురించి వివరించారు. ఇందులో భాగంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఎఫ్పిఓలు రైతులు పండించిన ధాన్యాల స్టాల్స్ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో సెర్ప్ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ బి.శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, డీఆర్డీఏ పిడి బి.ఈశ్వరయ్య, ఇతర జిల్లాల డీఆర్డీఏ పిడిలు నరసయ్య, ఆనంద్ నాయక్, శ్రీధర్ రెడ్డి, రమణారెడ్డి, ఫ్లిప్ కార్ట్ గ్రాసరి మేనేజర్ గిరిబాబు, సెర్ప్ అదనపు డైరెక్టర్ సరళ, సెర్ప్ అదనపు డైరెక్టర్ మహిత, డీఆర్డీఏ-వెలుగు డిపిఎం బి.గంగాధర్, జిల్లా సమాఖ్య సెక్రెటరీ, విఓఏలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ కు సన్మానం చేసిన రూరల్ ఎస్సై శ్రీనివాసులు.



ధర్మవరం. : మండల పరిధిలోని కునుతురు గ్రామానికి చెందిన బాబావలి తన ఆటోలో ఒక ప్రయాణికుడివి మొబైల్ పడిపోయి ఉండగా సదరు మొబైల్ ను రూరల్ పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగింది. తదుపరి రూరల్ ఎస్సై శ్రీనివాసులు మొబైల్ ని స్వాధీనం చేసుకొని, విచారణ జరిపించగా ఆ మొబైల్ ఎండోమెంట్ ఆఫీసర్ సెల్ఫోన్ గా గుర్తించడం జరిగింది. తదుపరి ఆ ఫోనును ఎండోమెంట్ ఆఫీసర్కు అప్పగిస్తూ, తన నిజాయితీని చాటుకున్న ఆటో డ్రైవర్ బాబావలిని రూరల్ ఎస్సై ఘనంగా సన్మానించారు.

## శిరిడి సాయిబాబా ఆలయ అన్నదానమునకు రిటైర్డ్ ఉపాధ్యాయులు సత్యనారాయణ విరాళం.

ధర్మవరం.ˉ : పట్టణంలోని పుట్టపర్తి రోడ్డు సాయి నగర్ లో వెలసిన శ్రీ షిరిడి సాయిబాబా ఆలయములో ప్రతిరోజు నిత్య పూజలు, నిత్య అన్నదానం ను ఆలయంలో శ్రీ షిరిడి సాయిబాబా సేవా సమితి కమిటీ వారు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సేవా సమితి వారు నిర్వహిస్తున్న ఇటువంటి కార్యక్రమాలకు తనవంతుగా రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎలుగోటి సత్య నారాయణప్ప 3 లక్షల రూపాయలను నిత్య అన్నదానం చేయుట కొరకు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా దాత సత్య నారాయణప్ప మాట్లాడుతూ భక్తి మార్గంలోనే సుఖవంతమైన సంతోషము, మనశ్శాంతి ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా సేవా సమితి వారు నిత్యం వందలాది మందికి అన్నదాన కార్యక్రమం చేయడం అది దైవ సేవతో సమానమని వారు తెలిపారు. తదుపరి దాత పేరిటన ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత వారిని సేవాసమితి కమిటీ వారు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వీరనారాయణ, కార్యదర్శి రామలింగయ్య, ఉపాధ్యక్షులు టిసి. నారాయణరెడ్డి, కోశాధికారి సూర్యనారాయణ, డైరెక్టర్ సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో 10 విద్యార్థులు ఇంటర్న్షిప్ కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోండి.

-విద్యార్థినీలకు వృత్తివిద్య కోర్సులు పై శిక్షణ తరగతులు.

-జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఇంటర్న్ షిప్ కార్యక్రమాలు.

-హెడ్మాస్టర్ సుమన.


ధర్మవరం : ధర్మవరం పట్టణంలోని జీవీఈ జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు వ్రాసిన విద్యార్థినీలకు వేసవి సెలవుల్లో భాగంగా ఇంటర్నెట్ షిప్ కార్యక్రమంలో భాగంగా సమగ్ర శిక్ష అభియాన్ వారి ఆధ్వర్యంలో 10 రోజులు పాటు శిక్షణ నిర్వహిస్తున్నామని హెడ్మాస్టర్ సుమన, ఒకేషనల్ టీచర్లు కళ్యాణి అనూష లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....... వృత్తి విద్య కోర్సులు రెండు విభాగాలుగా ఉన్నాయని అందులో యాపిరల్ అండ్ మేడ్ అప్స్ అండ్ బ్యూటీ వెల్నెస్ అను వాటికి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇటువంటి కోర్సులు బాలికలకు తమ చదువు ముగించుకున్న తర్వాత జీవితంలో ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఇటువంటి కోర్సులు పట్ల విద్యార్థినీల తల్లిదండ్రులు కూడా తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## భక్తిశ్రద్ధలతో మండల పూజలు



పత్తికొండ :- నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ పట్టణంలోని అంజినేయ నగర్ లో వెలసిన శివాలయంలో మండల పూజలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. అర్చకులు యం కె నాగరాజు రావు, రాఘవేంద్రస్వామి బృందం శుక్రవారం వేకువ ఝాముననే మహాదేవుని కి వినాయకుడు కి , పార్వతీ దేవి కి , నాగదేవతల కి , అంజినేయ స్వామి కి పంచాంభృత అభిషేకాదులు నిర్వహించి, నూతన పట్టువస్త్రాలు, ఆభరణాలు ధరింపజేసి, వివిధ రకాల పూలమాలలతో సుందరంగా అలంకరించి, అర్చనలు, ప్రత్యేక పూజలు చేశారు. శివాలయం ముందు ధ్వజ స్తంభం, వినాయకుడు, పార్వతీ దేవి, నాగదేవత ల విగ్రహ ప్రతిష్ట, అంజినేయ స్వామి ఆలయ గోపురం పై, శివాలయగోపురం పై కళాశాల ప్రతిష్ట చేసి మండల కాలం పూర్తి ఐనందుకు శాంతి హెూమం నిర్వహించారు. అర్చకులు పూర్ణాహుతి గావించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. మండల పూజ కార్యక్రమం సందర్భంగా ఆంజనేయ నగర్ వాసులు ఆలయానికి విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు. నిర్వాహకులు ఆలయానికి విచ్చేసిన భక్తులకు దాతల సహాయం తొ అన్నప్రసాదం అందించారు.

## అభివృద్ధికి ఆకర్షతులై టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు



కర్నూలు జిల్లా : ఎమ్మిగనూరు నియోజకవర్గం వేముగోడు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు, రాష్ట్ర వైష్ణవ కార్పోరేషన్ డైరెక్టర్ వెంకట సాయి నాథ్ గారు, వారి అనుచరులు 400 మంది మరియు వైసీపీ నాయకులు, కాంట్రాక్టర్ చిన్న నాటూర్ ఈశ్వర్ వారి అనుచరులు దాదాపు 100 మంది, దాదాపు మొత్తం 500 మంది ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారి సమక్షంలో టీడీపిలో చేరారు. ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా వేసి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలోకి వస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి పార్టీ అభ్యున్నతికి, ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు పట్టణ పరిసర గ్రామ ప్రజలకు శుభవార్త.

ఆత్మకూరు ఏప్రిల్ 4









## ఆత్మకూరు 15వ వార్డు 60 బూత్ రెండో రోజు టిడిపి సభ్యత్వంకార్డు ఇంటింటికిపంచుట.

(ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు.)



ఆత్మకూరు : శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండలం.ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు 15 వార్డు 60 బూత్ రెండో రోజు టిడిపి సభ్యత కార్డు పంచడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తిమోతి కన్వీనర్ యూసఫ్ పూల భాష అంకి సురేష్ రాజు రాజశేఖర్ పుల్లయ్య మంగయ్య గోవిందు ఈ కార్యక్రమం టిడిపి నాయకులు పాల్గొన్నారు

## వీఆర్ ఏ మృతికి నివాళులు



ఉరవకొండ మండలం : లత్తవరం గ్రామం నందు తలారిగా విధులు నిర్వహిస్తున్నటువంటి తలారి జయమ్మ స్వర్గస్తులైనారు ఈ విషయం తెలుసుకున్న ఉరవకొండ మండల అధికారులు తహసీల్దార్ మహబూబ్ బాషా, ఆర్ ఐరామకృష్ణ వీఆర్ వో షేక్షా, నాగన్న వీఆర్ ఏ లులు పెద్దన్న, రవి, గణేష్, సురేష్ బాబు, సుంకన్న, ఓబులేసు, శర్మాష్ లత్తవరం గ్రామ మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప వంకలపాటి మోహన్ గ్రామ పంచాయతీ కార్యదర్శి - ఆశిర్ బాబు -గోపాల్ నాయక్ ,సచివాలయ సిబ్బంది భౌతిక కాయానికి నివాళులర్పించి దహన సంస్కారల కొరకు రెవెన్యూ శాఖ తరపున 25000/- అలాగే బోధపాటి గోవిందప్ప గారు 5000/- నగదు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

## శ్రీశైలం నల్లమల ఘాట్ రోడ్లో మంటలు చెలరేగి యాత్రికుల కారు దగ్ధం.



ఆత్మకూరు : నంద్యాల జిల్లాలోని శ్రీశైలం నియోజక వర్గంశ్రీశైలం ఆలయానికి వెళ్తుండగా నల్లమల ఘాట్ రోడ్డులో మంటలు చెలరేగి యాత్రికుల కారు దగ్ధం అయ్యింది.. గుంటూరుకు చెందిన యాత్రికులు ఇన్నోవా కారులో శ్రీశైలం మల్లన్న దర్శనానికి వెళుతుండగా.. ఈ ఘటన చోటు చేసుకుంది. చిన్నారుట్ల సమీపంలో కారు ఇంజిన్ భాగంలోని బ్యాటరీలో షార్ట్ సర్క్యూట్తో పొగలు వచ్చాయి. దీంతో అప్రమత్తమైన వారు ఆ కారులో నుంచి బయటకు దిగారు. ఇక, క్షణాల్లో మంటలు చెలరేగి కారు మొత్తం వ్యాపించాయి. కారులో నుంచి భక్తులు దిగడంతో ప్రాణాపాయం తప్పింది. ఫారెస్ట్లోకి మంటలు వ్యాపించకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు.

## సిజేరియన్ తర్వాత.. కోలుకోవాలంటే..!

ఈ రోజుల్లో సిజేరియన్ డెలివరీలు సర్వసాధారణమైపోయాయి. నార్మల్ డెలివరీలో నొప్పుల్ని భరించలేకో, ఇతర అనారోగ్యాల వల్లో.. ఇలా కారణమేదైనా సి-సెక్షన్ డెలివరీల వైపే మొగ్గు చూపుతున్నారు కొందరు మహిళలు. ఈ రోజుల్లో సిజేరియన్ డెలివరీలు సర్వసాధారణమైపోయాయి. నార్మల్ డెలివరీలో నొప్పుల్ని భరించలేకో, ఇతర అనారోగ్యాల వల్లో.. ఇలా కారణమేదైనా సి-సెక్షన్ డెలివరీల వైపే మొగ్గు చూపుతున్నారు కొందరు మహిళలు. అయితే సిజేరియన్ తర్వాత కోలుకోవడానికి చాలా సమయం పడుతుందని, ఆ తర్వాత కూడా దీర్ఘకాలంలో పలు అనారోగ్యాలు తలెత్తే అవకాశాలు ఉంటాయని కొంతమంది భావిస్తుంటారు. కానీ డెలివరీ తర్వాత కొన్ని జాగ్రత్తలు పాటిస్తే సిజేరియన్ నొప్పుల నుంచి త్వరగా కోలుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

## మహిళలకు షాక్ పెరిగిన బంగారం ధరలు తులం ఎంత ఉందంటే



భారతీయ మహిళలకు బంగారం అంటే ఎంత ఇష్టమో చెప్పక్కర్లేదు. పండగలు, శుభకార్యలకు బంగారు నగలు కొనుగోలు చేస్తుంటారు. కానీ ఇప్పుడు పసిడి ధరలు సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. రోజు రోజుకు పెరుగుతున్న పసిడి ధరలు చూసి షాకవుతున్నారు జనాలు. పెళ్లిళ్ల సీజన్ కావడంతో బంగారం బంగారం ధరలు భారీగా పెరుగుతున్నాయి. ఈరోజు ఫిబ్రవరి 6న ఉదయం 7 గంటల సమయంలో దేశీయ మార్కెట్లో పసిడి ధరలలో మార్పులు చోటు చేసుకున్నాయి. నిన్న తులం బంగారం ధర రూ.82 వేలు దాటింది. మరీ ఈరోజు ఎంత ఉందో తెలుసుకుందాం. దేశీయ మార్కెట్లో 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రేట్ రూ.86,250గా ఉండగా.. 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ. 79,060 వద్ద కొనసాగుతుంది. నిన్నటితో పోలిస్తే బంగారం ధర స్వల్పంగా పెరిగింది. ఇక దేశంలోని పలు ప్రధాన నగరాల్లోనూ బంగారం ధరలలో మార్పులు వచ్చాయి. ముంబైలో 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రేట్ రూ.86,250గా ఉండగా.. 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ. 79,060 వద్ద కొనసాగుతుంది. ఇక హైదరాబాద్ లో ఈరోజు ఉదయం 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ. 1040 మేర పెరిరిగి రూ.86,240 వద్దకు చేరింది. అలాగే 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.950 పెరగడంతో తులం రేట్ రూ.79,050కు చేరింది. ఇక విజయవాడ, విశాఖపట్నం, నెల్లూరు, వరంగల్ ప్రాంతాల్లోనూ ఇవే ధరలు కొనసాగుతున్నాయి.

## ఐఫోన్‌లో నయా ఫీచర్.. ఇక ఆ సమస్యలకు చెక్..!




2025 మొదటి త్రైమాసికానికి సంబంధించి ఆపిల్ కంపెనీ ఆర్థిక ఫలితాలను ఇటీవల విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఈవో టిమ్ కుక్ మాట్లాడుతూ త్రైమాసిక ఆదాయం 124.3 బిలియన్లకు చేరుకుందని, గతేడాదితో పోల్చితే నాలుగు శాతం ఎక్కువని తెలిపారు. అలాగే ఆపిల్ ఇంటిలిజెన్స్ ను ఏప్రిల్ నెలలో భారతదేశంలో ప్రవేశపెడుతున్నామని వెల్లడించారు. అక్కడ స్థానికీరించిన ఇంగ్లిషుతో పాటు ఇతర భాషల్లో కూడా అందుబాటులో ఉంటుందన్నారు. ఆపిల్ ఇంటిలిజెన్స్ ను మరింత ముందుకు తీసుకువెళ్లే విధానంలో భాగంగా ఈ చర్యలు తీసుకుంటున్నామన్నారు. టిమ్ కుక్ మాట్లాడుతూ ఐఫోన్ ఇన్ స్టాల్ బేస్ ఆల్ టైమ్ హైకి పెరిగిందని తెలిపారు. డిసెంబర్ త్రైమాసికంలో యూఎస్ఏ, చైనా, ఇండియా, యూకే, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, జపాన్ లలో అత్యధికంగా అమ్ముడైన ఫోన్లలో ఒకటిగా నిలిచిందని వెల్లడించారు. అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో గొప్ప ఫలితాలను సాధించామని, ముఖ్యంగా ఇండియాపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామన్నారు. ఈ త్రైమాసికంలో అక్కడ ఐఫోన్ అత్యధికంగా అమ్ముడైన మోడల్ గా నిలిచిందన్నారు. ఈ నేపథ్యంలో ఇండియాలో నాలుగు కొత్త దుకాణాలను ప్రారంభిస్తామన్నారు. ప్రపంచంలోనే రెండో అతి పెద్ద స్మార్ట్ ఫోన్ మార్కెట్, మూడో అతి పెద్ద పీసీ, టాబ్లెట్ల మార్కెట్ గా ఇండియా పేరు గాంచిందన్నారు. ఆపిల్ కంపెనీ కొత్త సీఎఫ్ వో కెవాన్ ఫరేఖ్ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న దేశాల్లోనూ తమ ఫోన్లకు బలమైన డిమాండ్ ఉందన్నారు. దీని కారణంగానే తమ వాటాదారులకు 30 బిలియన్ డాలర్లకు పైగా తిరిగి ఇవ్వడానికి అవకాశం కలిగిందన్నారు. ఆపిల్ ఇంటిలిజెన్స్ పనిచేయాలంటే తాజాగా విడుదల చేసిన ఐవోఎస్ 18.2, ఐప్యాడ్ ఓఎస్ 18.2, మ్యాక్ఓఎస్ సెక్యూరియా 15.2 తదితర ఫీచర్లు ఉండాలి. లేకపోతే అప్ డేట్ చేసుకోవాలి. ఈ ఏఐ ఫీచర్ కు ఐఫోన్ 15 ప్రో, ఐఫోన్ 15 ప్రో మ్యాక్స్, ఐఫోన్ 16, ఐఫోన్ 16 ప్లస్, ఐఫోన్ 16 ప్రో, ఐఫోన్ 16 ప్రో మ్యాక్స్ సపోర్టు చేస్తాయి. అలాగే ఐప్యాడ్ లకు సంబంధించి ఏ17 చిప్, ఎంఐ చిప్ లతో పాటు తర్వాత వచ్చిన లేటెస్ట్ డివైజ్ లతో పనిచేస్తుంది. మ్యాక్స్ ఎంఐ చిప్ లతో పాటు తర్వాత వచ్చిన లేటెస్ట్ డివైజ్ లలో అందుబాటులో ఉంటుంది.

## రతన్ టాటా రూ.15 వేల కోట్లు ఎవరికి వస్తాయి? వీలునామాలోని వ్యక్తుల పేర్లపై గందరగోళం ఎందుకు?

రతన్ టాటా ఈ రోజు మన మధ్య లేకపోవచ్చు కానీ ఆయన చేసిన కృషి, జ్ఞాపకాలు, ఆయన నిర్మించిన సంస్థలు ఎప్పటికీ నిలిచి ఉంటాయి. కానీ ఆయన మరణానంతరం ఆయన ఆస్తి విలువ రూ.15,000 కోట్లు ఉండటంపై ఆందోళనలు పెరిగాయి. రతన్ టాటా ఎండోమెంట్ ఫౌండేషన్ టాటా వీలునామాలో చాలా మంది పేర్లు ఉన్నాయి. కానీ రతన్ టాటా రూ. 15,000 కోట్లు ఎవరికి లభిస్తాయనే దానిపై ఇప్పటికీ గందరగోళం ఉంది?

**వీలునామాలో ఈ వ్యక్తుల పేర్లు:**

రతన్ టాటా వీలునామాలో అతని ఫౌండేషన్, అతని సోదరుడు జిమ్మీ టాటా, అతని సవతి సోదరీమణులు షిరిన్, డీనా జీజీభోయ్, అతని ఇంటి సిబ్బంది ఉన్నారు. అతని వీలునామాలో అతనికి దగ్గరగా ఉన్నవారి కోసం ఆలోచనాత్మక ఏర్పాట్లు జరిగాయి. అందులో ఈ వ్యక్తుల పేర్లు కూడా ఉన్నాయి.

### ఎవరికి డబ్బు వస్తుంది?


రతన్ టాటా ఈ ఫౌండేషన్ ను ఆయన వ్యక్తిగత డబ్బుతో నిర్వహిస్తోంది. దీని ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు జరుగుతాయి. కానీ ట్రస్టీలను ఎవరు ఎన్నుకుంటారో ఇంకా స్పష్టంగా తెలియలేదు. ఎందుకంటే రతన్ టాటా తన వీలునామాలో దీనికి సంబంధించి ఎటువంటి స్పష్టమైన సూచనలు ఇవ్వలేదు. ఇప్పుడు అటువంటి పరిస్థితిలో టాటా గ్రూప్‌తో అనుబంధించబడిన వ్యక్తులు ట్రస్టీ కోసం నిష్పాక్షిక వ్యక్తి సహాయం తీసుకోవచ్చు. ఎకనామిక్ టైమ్స్‌లోని ఒక నివేదిక ప్రకారం.. ఈ కేసులో సుప్రీంకోర్టు రిటైర్డ్ ప్రధాన న్యాయమూర్తిని మధ్యవర్తిగా నియమించవచ్చు. ఇది ట్రస్టీని ఎంచుకునే హక్కు ఎవరికి ఉందో నిర్ణయిస్తుంది. టాటా వీలునామాను అమలు చేసే వ్యక్తులు, టాటా కుటుంబం లేదా టాటా ట్రస్ట్ సభ్యులు?

### రతన్ టాటా నికర విలువ:

రతన్ టాటా 2022 సంవత్సరంలో సామాజిక సేవ కోసం, రతన్ టాటా ఎండోమెంట్ ట్రస్ట్ సంస్థలను స్థాపించారు. వీటిని తన డబ్బుతో నిర్వహిస్తున్నారు. దేశంలోని అతిపెద్ద వ్యాపార సంస్థ టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ అయిన టాటా సన్స్‌లోని లో రతన్ టాటాకు 0.83% వాటా ఉంది. హురున్ రిచ్ లిస్ట్ ప్రకారం, రతన్ టాటా వ్యక్తిగత నికర విలువ రూ.7,900 కోట్లు. కానీ ఆయన కంపెనీలలో వాటాల కారణంగా ఆయన నికర విలువ రూ. 15,000 కోట్లకు పైగా ఉందని వర్గాలు తెలిపాయి.

### కోట్లాది రూపాయలు ఏమవుతాయి?

రతన్ టాటా తన సంపాదనను సామాజిక సేవకు ఖర్చు చేసేవారు. అటువంటి పరిస్థితిలో అతని ఆస్తులలో



ఎక్కువ భాగం ద్వారా నిర్వహించబడుతుందని, మిగిలినవి ట్రస్ట్ ద్వారా చూసుకుంటారని భావిస్తారు. అతని లగ్జరీ కార్లతో సహా అతని అన్ని వాహనాలను కూడా వేలం వేసి, వచ్చిన డబ్బును కి విరాళంగా ఇస్తారు. రతన్ టాటా తన డబ్బును సామాజిక సేవ కోసం ఉపయోగించాలని కోరుకున్నారు. రతన్ టాటా .ను స్థాపించారు. శాస్త్రి, బుర్జిస్ తారాపోర్‌వాలా హోల్డింగ్ ట్రస్టీలుగా నియమించారు. కానీ ఇప్పుడు ట్రస్టీ ఎవరు అవుతారనే దాని గురించి ఎటువంటి సమాచారం లేదు. రతన్ టాటా తన వీలునామాలో డారియస్ ఖంబట్టా, మెహ్లి మిస్త్రీ, షిరిన్, దయానా జెజీభోయ్‌లను ఎగ్జిక్యూటివ్‌లుగా ఎన్నుకున్నారు. ఖంబాటా ఒక సీనియర్ న్యాయవాది, రతన్ టాటా వీలునామాను అమలు చేసే వ్యక్తి కూడా. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. సాధారణంగా వీలునామాలో ఆస్తి నిర్వహణ గురించి నిర్దిష్ట సూచనలు లేకపోతే, మరణించిన వ్యక్తి కోరికల ప్రకారం వ్యవహరించడం కార్యనిర్వాహకుల బాధ్యత అని ఎకనామిక్ టైమ్స్ నివేదించింది.


## ఇల్లు కొన్నప్పుడు, అమ్మినప్పుడు ప్రభుత్వం రూ. లక్ష ఎందుకు వసూలు చేస్తుంది? ఇదే కారణం!











సగటు వ్యక్తి ఇల్లు కట్టుకోవడానికి తన జీవితాంతం పొదుపు చేస్తాడు. కానీ అతను ఇల్లు కొనాలనుకున్నప్పుడు, ప్రభుత్వానికి పన్నులు చెల్లించాలి. ప్రభుత్వం ప్రతిసారీ పన్నులు ఎందుకు వసూలు చేస్తుందో తెలుసుకోండి. ఏదైనా కారణం చేతనైనా ఇల్లు కొనవలసి వచ్చినప్పుడు లేదా అమ్మవలసి వచ్చినప్పుడు అతను ప్రభుత్వానికి భారీ పన్నులు చెల్లించాల్సి ఉంటుంది.. ప్రతి ఒక్కరూ సొంత ఇల్లు కలిగి ఉండాలని కలలు కంటారు. ఒక వ్యక్తి తన జీవితాంతం కష్టపడి పనిచేస్తాడు. ఇల్లు కట్టడానికి ప్రతి పైసాను ఆదా చేస్తాడు. కానీ ఏ వ్యక్తి అయినా ఏదైనా కారణం చేతనైనా ఇల్లు కొనవలసి వచ్చినప్పుడు లేదా అమ్మవలసి వచ్చినప్పుడు అతను ప్రభుత్వానికి భారీ పన్నులు చెల్లించాల్సి ఉంటుంది. మీరు ఇల్లు కొన్నప్పుడు లేదా అమ్మినప్పుడు ప్రభుత్వం లక్షల రూపాయలు పన్నుగా ఎందుకు తీసుకుంటుందో తెలుసా?

ప్రతి ఒక్కరూ సొంత ఇల్లు కలిగి ఉండాలని కలలు కంటారు. ఒక వ్యక్తి తన జీవితాంతం కష్టపడి పనిచేస్తాడు. ఇల్లు కట్టడానికి ప్రతి పైసాను ఆదా చేస్తాడు. కానీ ఏ వ్యక్తి అయినా ఏదైనా కారణం చేతనైనా ఇల్లు కొనవలసి వచ్చినప్పుడు లేదా అమ్మవలసి వచ్చినప్పుడు అతను ప్రభుత్వానికి భారీ పన్నులు చెల్లించాల్సి ఉంటుంది. మీరు ఇల్లు కొన్నప్పుడు లేదా అమ్మినప్పుడు ప్రభుత్వం లక్షల రూపాయలు పన్నుగా ఎందుకు తీసుకుంటుందో తెలుసా?

1 / 5

నిబంధనల ప్రకారం.. ఒక వ్యక్తి తన ఇంటిని అమ్మితే అతను ప్రభుత్వానికి పన్ను చెల్లించాలి. మీరు మీ మూలధన ఆస్తులలో దేనినైనా (భూమి లేదా ఆస్తి వంటివి) అమ్మినప్పుడు, దాని నుండి మీరు సంపాదించే ఏ లాభాన్ని అయినా మూలధన లాభం అంటారు. ఈ లాభంపై ప్రభుత్వం పన్నులు విధిస్తుంది. భూమి అమ్మకంపై వచ్చే లాభాలపై పన్నుకు సంబంధించి ప్రభుత్వం కొన్ని నియమాలను రూపొందించింది. ఈ నియమాల ప్రకారం మీరు పన్నులు చెల్లించాల్సి ఉంటుంది.

నిబంధనల ప్రకారం.. ఒక వ్యక్తి తన ఇంటిని అమ్మితే అతను ప్రభుత్వానికి పన్ను చెల్లించాలి. మీరు మీ మూలధన ఆస్తులలో దేనినైనా (భూమి లేదా ఆస్తి వంటివి) అమ్మినప్పుడు, దాని నుండి మీరు సంపాదించే ఏ లాభాన్ని అయినా మూలధన లాభం అంటారు. ఈ లాభంపై ప్రభుత్వం పన్నులు విధిస్తుంది. భూమి అమ్మకంపై వచ్చే లాభాలపై పన్నుకు సంబంధించి ప్రభుత్వం కొన్ని నియమాలను రూపొందించింది. ఈ నియమాల ప్రకారం మీరు పన్నులు చెల్లించాల్సి ఉంటుంది.

2 / 5

ఇప్పుడు మీరు ఇల్లు అమ్మడం వల్ల వచ్చే లాభంపై పన్నులు చెల్లించడం సమంజసమేనా అని ఆలోచిస్తుండవచ్చు. ప్రభుత్వం అన్ని సౌకర్యాలకు ఒక స్థిర రుసుమును నిర్ణయించింది. ఈ ఛార్జీల ప్రకారం, మీరు ఇల్లు కొనుగోలు చేసేటప్పుడు నమోదు చేసుకోవాలి. ఈ సమయంలో ఆస్తి యాజమాన్యం రిజిస్ట్రేషన్ ద్వారా మాత్రమే బదిలీ చేయబడుతుంది. అందుకే రిజిస్ట్రేషన్ రుసుములను ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. రిజిస్ట్రేషన్ తర్వాత ఆస్తి యాజమాన్యం కొనుగోలుదారునికి వెళుతుంది. రిజిస్ట్రేషన్ రుసుము ఆస్తి రకం, స్థానం మీద ఆధారపడి ఉంటుంది.

ఇప్పుడు మీరు ఇల్లు అమ్మడం వల్ల వచ్చే లాభంపై పన్నులు చెల్లించడం సమంజసమేనా అని ఆలోచిస్తుండవచ్చు. ప్రభుత్వం అన్ని సౌకర్యాలకు ఒక స్థిర రుసుమును నిర్ణయించింది. ఈ ఛార్జీల ప్రకారం, మీరు ఇల్లు కొనుగోలు చేసేటప్పుడు నమోదు చేసుకోవాలి. ఈ సమయంలో ఆస్తి యాజమాన్యం రిజిస్ట్రేషన్ ద్వారా మాత్రమే బదిలీ చేయబడుతుంది. అందుకే రిజిస్ట్రేషన్ రుసుములను ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. రిజిస్ట్రేషన్ తర్వాత ఆస్తి యాజమాన్యం కొనుగోలుదారునికి వెళుతుంది. రిజిస్ట్రేషన్ రుసుము ఆస్తి రకం, స్థానం మీద ఆధారపడి ఉంటుంది.

3 / 5

ఇప్పుడు ఓ ప్రశ్న తలెత్తుతుంది. భూమిని ఒకటి కంటే ఎక్కువసార్లు కొని అమ్మితే, డబ్బును పదే పదే చెల్లించాల్సి ఉంటుందా? ప్రభుత్వ నిబంధనల ప్రకారం.. ఈ భూమి లేదా ఇల్లు కొనుగోలు చేసినా లేదా విక్రయించినా, ఆ సమయంలో ఉన్న నియమాలు, సర్కిల్ రేటు ప్రకారం ప్రభుత్వానికి పన్ను చెల్లించాలి.

ఇప్పుడు ఓ ప్రశ్న తలెత్తుతుంది. భూమిని ఒకటి కంటే ఎక్కువసార్లు కొని అమ్మితే, డబ్బును పదే పదే చెల్లించాల్సి ఉంటుందా? ప్రభుత్వ నిబంధనల ప్రకారం.. ఈ భూమి లేదా ఇల్లు కొనుగోలు చేసినా లేదా విక్రయించినా, ఆ సమయంలో ఉన్న నియమాలు, సర్కిల్ రేటు ప్రకారం ప్రభుత్వానికి పన్ను చెల్లించాలి.

4 / 5

ప్రభుత్వం అన్ని రకాల భూమి, ఇళ్ళు, ప్లాట్ల కొనుగోలు, అమ్మకాలపై పన్నులు విధిస్తుంది. ఈ పన్ను ఆ సమయంలోని నియమాలు, ప్రాంతంపై ఆధారపడి ఉంటుంది. ఈ రకమైన పన్నులన్నీ ప్రభుత్వ ఆదాయానికి వెళ్తాయని గుర్తించుకోవాలి. ఈ పన్నులలో కొన్ని నేరుగా రాష్ట్ర ప్రభుత్వానికి వెళ్తాయి, అలాగే అనేక రకాల పన్నులు కేంద్ర ప్రభుత్వానికి వెళ్తాయి. దీనిని ప్రభుత్వం ప్రజా అభివృద్ధి పనులకు ఉపయోగిస్తుంది. ప్రభుత్వం అన్ని రకాల భూమి, ఇళ్ళు, ప్లాట్ల కొనుగోలు, అమ్మకాలపై పన్నులు విధిస్తుంది. ఈ పన్ను ఆ సమయంలోని నియమాలు, ప్రాంతంపై ఆధారపడి ఉంటుంది. ఈ రకమైన పన్నులన్నీ ప్రభుత్వ ఆదాయానికి వెళ్తాయని గుర్తించుకోవాలి. ఈ పన్నులలో కొన్ని నేరుగా రాష్ట్ర ప్రభుత్వానికి వెళ్తాయి, అలాగే అనేక రకాల పన్నులు కేంద్ర ప్రభుత్వానికి వెళ్తాయి. దీనిని ప్రభుత్వం ప్రజా అభివృద్ధి పనులకు ఉపయోగిస్తుంది.

## తక్కువ ధరలో బెస్ట్ బైక్ కావాలా మార్కెట్‌లో అందుబాటులో ఉన్న టాప్ ఫైవ్ బ్రాండ్లు ఇవే











మన దేశంలో మోటారు సైకిళ్ల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. తమ అవసరాల కోసం ప్రతి ఒక్కరూ వీటిని కొనుగోలు చేస్తున్నారు. తిండి, బట్ట, ఇల్లుతో పాటు బైక్ కూడా కనీస వసతుల సరసన చేరింది. మన దేశంలో చాలా మంది సామాన్య, మధ్య తరగతి ప్రజలే ఉంటారు. వారికి వచ్చే ఆదాయాలు కూడా పరిమితంగా ఉంటాయి. ఈ నేపథ్యంలో ఖరీదైన బైక్ లను కొనుగోలు చేయడం వారికి సాధ్యం కాదు. అయితే మంచి పనితీరు, అధిక మైలేజ్, స్టైలిష్ లుక్ తో ఆకట్టుకుంటూ తక్కువ ధరలో లభించే మోటారు సైకిళ్లు మార్కెట్ లో చాలా ఉన్నాయి. కేవలం లక్ష రూపాయల ధరలో అందుబాటులో ఉన్న ప్రముఖ కంపెనీల ద్విచక్ర వాహనాల గురించి తెలుసుకుందాం. దేశంలోని క్రేజీ బైక్ లలో బజాజ్ పల్సర్ 150 ముందు వరుసలో ఉంటుంది. ఆకట్టుకునే డిజైన్, అద్భుతమైన ఇంజిన్ దీని ప్రత్యేకతలు. దీనిలో 149.5 సీసీ ఇంజిన్ నుంచి 14.8 బీహెచ్పీ శక్తి విడుదల అవుతుంది. సుమారు 45 నుంచి 50 కిలోమీటర్ల మధ్య మైలేజీ వస్తుంది. గంటకు గరిష్ట వేగం 115 కిలోమీటర్లు. ఈ బైక్ రూ.99 వేల నుంచి రూ.1,04,000 ధరలో లభిస్తుంది.

దేశంలోని క్రేజీ బైక్ లలో బజాజ్ పల్సర్ 150 ముందు వరుసలో ఉంటుంది. ఆకట్టుకునే డిజైన్, అద్భుతమైన ఇంజిన్ దీని ప్రత్యేకతలు. దీనిలో 149.5 సీసీ ఇంజిన్ నుంచి 14.8 బీహెచ్పీ శక్తి విడుదల అవుతుంది. సుమారు 45 నుంచి 50 కిలోమీటర్ల మధ్య మైలేజీ వస్తుంది. గంటకు గరిష్ట వేగం 115 కిలోమీటర్లు. ఈ బైక్ రూ.99 వేల నుంచి రూ.1,04,000 ధరలో లభిస్తుంది.

1 / 5

స్టైలిష్ బైక్ లను కొనుకునే వారికి టీవీఎస్ అపాచీ ఆర్టీఆర్ 160 చాలా బాగుంటుంది. 160 సీసీ ఇంజిన్ తో బండి పనితీరు చాలా మెరుగ్గా ఉంటుంది. సుమారు 45 నుంచి 50 కిలోమీటర్ల మైలేజీ ఇస్తుంది. గంటకు 118 కిలోమీటర్ల గరిష్ట వేగంతో ప్రయాణిస్తుంది. ఇంజిన్ నుంచి 15.6 బీహెచ్పీ గరిష్ట శక్తి విడుదల అవుతుంది. ఈ మోటారు సైకిల్ రూ.1,05,000కు కొనుగోలు చేయవచ్చు.

స్టైలిష్ బైక్ లను కొనుకునే వారికి టీవీఎస్ అపాచీ ఆర్టీఆర్ 160 చాలా బాగుంటుంది. 160 సీసీ ఇంజిన్ తో బండి పనితీరు చాలా మెరుగ్గా ఉంటుంది. సుమారు 45 నుంచి 50 కిలోమీటర్ల మైలేజీ ఇస్తుంది. గంటకు 118 కిలోమీటర్ల గరిష్ట వేగంతో ప్రయాణిస్తుంది. ఇంజిన్ నుంచి 15.6 బీహెచ్పీ గరిష్ట శక్తి విడుదల అవుతుంది. ఈ మోటారు సైకిల్ రూ.1,05,000కు కొనుగోలు చేయవచ్చు.

2 / 5

స్టైలిష్ లుక్, సాలిడ్ ఫెర్మార్మెన్స్ తో యువతను యమహా ఎఫ్ జెడ్ -ఎస్ వీ3 ఎంతో ఆకట్టుకుంటోంది. ప్రీమియం కమ్యూటర్ విభాగంలో ప్రముఖ బైక్ లా మారింది. దీనిలో 149 సీసీ ఇంజిన్ ఏర్పాటు చేశారు. దాని నుంచి 12.4 బీహెచ్ పీ పవర్ విడుదల అవుతుంది. గంటకు గరిష్టంగా 114 కిలోమీటర్ల వేగంతో పరుగులు తీస్తుంది. లీటర్ పెట్రోలుకు దాదాపు 45 కిలోమీటర్ల మైలేజ్ ఇస్తుంది. ఈ బైక్ రూ.1,05,000లకు అందుబాటులో ఉంది.

స్టైలిష్ లుక్, సాలిడ్ ఫెర్మార్మెన్స్ తో యువతను యమహా ఎఫ్ జెడ్ -ఎస్ వీ3 ఎంతో ఆకట్టుకుంటోంది. ప్రీమియం కమ్యూటర్ విభాగంలో ప్రముఖ బైక్ లా మారింది. దీనిలో 149 సీసీ ఇంజిన్ ఏర్పాటు చేశారు. దాని నుంచి 12.4 బీహెచ్ పీ పవర్ విడుదల అవుతుంది. గంటకు గరిష్టంగా 114 కిలోమీటర్ల వేగంతో పరుగులు తీస్తుంది. లీటర్ పెట్రోలుకు దాదాపు 45 కిలోమీటర్ల మైలేజ్ ఇస్తుంది. ఈ బైక్ రూ.1,05,000లకు అందుబాటులో ఉంది.

3 / 5

పట్టణాలు, గ్రామాలతో పాటు అన్ని రకాల రోడ్లపై హీరో ఎక్స్ ట్రీమ్ 160ఆర్ బైక్ చక్కగా పరుగులు తీస్తుంది. ఆధునిక డిజైన్, మంచి పనితీరుతో ఆకట్టుకుంటోంది. దానికి తోడు మన దేశంలో హీరో బ్రాండ్ కు ఉన్న ఆదరణ తెలిసిందే. దీనిలోని 163 సీసీ ఇంజిన్ నుంచి 15 బీహెచ్ పీ పవర్ విడుదల అవుతుంది. దాదాపు 45 కిలోమీటర్ల మైలేజీ రావడంతో పాటు గంటకు 110 కిలోమీటర్ల గరిష్ట వేగంతో ప్రయాణం చేయవచ్చు. ఈ బండి ధర రూ.1,05,000. పట్టణాలు, గ్రామాలతో పాటు అన్ని రకాల రోడ్లపై హీరో ఎక్స్ ట్రీమ్ 160ఆర్ బైక్ చక్కగా పరుగులు తీస్తుంది. ఆధునిక డిజైన్, మంచి పనితీరుతో ఆకట్టుకుంటోంది. దానికి తోడు మన దేశంలో హీరో బ్రాండ్ కు ఉన్న ఆదరణ తెలిసిందే. దీనిలోని 163 సీసీ ఇంజిన్ నుంచి 15 బీహెచ్ పీ పవర్ విడుదల అవుతుంది. దాదాపు 45 కిలోమీటర్ల మైలేజీ రావడంతో పాటు గంటకు 110 కిలోమీటర్ల గరిష్ట వేగంతో ప్రయాణం చేయవచ్చు. ఈ బండి ధర రూ.1,05,000.

4 / 5

దేశంలోని ప్రజలు విశ్వసించే బ్రాండ్లలో హోండా ఒకటి. ఈ కంపెనీ విడుదల చేసిన హోండా సీబీ షైన్ ఎంతో ఆకట్టుకుంటోంది. దీనిలోని 124 సీసీ ఇంజిన్ నుంచి 10.5 బీహెచ్ పీ గరిష్ట శక్తి విడుదల అవుతుంది. దాదాపు 60 కిలోమీటర్ల మైలేజీ వస్తుంది. గంటకు 95 కిలోమీటర్ల గరిష్ట వేగంతో ప్రయాణం చేయవచ్చు. కేవలం రూ.75 వేల నుంచి 80 వేల మధ్య లభిస్తుంది.

దేశంలోని ప్రజలు విశ్వసించే బ్రాండ్లలో హోండా ఒకటి. ఈ కంపెనీ విడుదల చేసిన హోండా సీబీ షైన్ ఎంతో ఆకట్టుకుంటోంది. దీనిలోని 124 సీసీ ఇంజిన్ నుంచి 10.5 బీహెచ్ పీ గరిష్ట శక్తి విడుదల అవుతుంది. దాదాపు 60 కిలోమీటర్ల మైలేజీ వస్తుంది. గంటకు 95 కిలోమీటర్ల గరిష్ట వేగంతో ప్రయాణం చేయవచ్చు. కేవలం రూ.75 వేల నుంచి 80 వేల మధ్య లభిస్తుంది.




### ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు
## ఏది బెస్ట్ పాత, కొత్త విధానాల్లో తేడాలివే

నిర్ణీత పరిమితికి మించిన ఆదాయం సంపాదించే దేశంలోని పౌరులందరూ ప్రభుత్వానికి ఆదాయపు పన్ను చెల్లించాలి. అయితే వారికి ఖర్చులు, పెట్టుబడులకు సంబంధించి కొన్ని మినహాయింపులు లభిస్తాయి. ప్రస్తుతం పాత, కొత్త విధానాల్లో ఆదాయపు పన్ను చెల్లింపులు చేయవచ్చు ఏ విధానంలో ఎక్కువ మినహాయింపు లభిస్తుందో లెక్కించుకుని నిర్ణయం తీసుకోవాలి. కొత్త విధానంలో ఏడాదికి రూ.12.75 లక్షల వరకు సంపాదించేవారు (రూ.75 వేల ప్రామాణిక తగ్గింపుతో సహా) 2025-26 ఆర్థిక సంవత్సరంలో సున్నా పన్ను చెల్లిస్తారు. అయితే ఈ విధానంలో రూ.75 వేల ప్రామాణిక మినహాయింపు ఉన్నప్పటికీ పెట్టుబడులకు తగ్గింపులు లేవు. ఒక వేళ ఆర్థిక సంవత్సరంలో రూ.12.75 లక్షల ఆదాయం దాటితే మొత్తం ఆదాయంపై పన్ను వర్తిస్తుంది. ఎటువంటి తగ్గింపులు ఉండవు. ఎటుకంటే ఈ విధానంలో హెచ్ఆర్ఏ, ఈఎల్ఎస్ఎస్, ఐదేళ్ల ఫిక్స్ డ్ డిపాజిట్, ఎన్పీఎస్ తదితర వాటిని క్లెయిమ్ చేసుకునే వీలుండదు. బడ్జెట్ లో పాత పన్ను విధానాన్ని మార్చలేదు. దీనిలో రిబేటు కారణంగా రూ.5 లక్షల వరకూ ఆదాయం పన్ను రహితంగా ఉంటుంది. అలాగే ఈ విధానంలో సెక్షన్ 80సీ కింద పీపీఎఫ్, ఈఎల్ఎస్ఎస్, ఎల్ఐసీ ప్రీమియాలకు రూ.1.50 లక్షల వరకూ మినహాయింపు ఉంటుంది. సెక్షన్ 80డీ కింద ఆరోగ్య బీమా ప్రీమియాలను క్లెయిమ్ చేసుకోవచ్చు. సెక్షన్ 24(బి) ప్రకారం రూ.2 లక్షల వరకూ హౌసింగ్ రుణంపై వడ్డీని మినహాయింపు లభిస్తుంది. వీటితో పాటు హెచ్ఆర్ఏ, ఎల్టీఏ తదితర ఇతర ప్రయోజనాలు కూడా కలుగుతాయి. ఆదాయపు పన్ను నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఏడాదికి రూ.12.75 లక్షల వరకూ సంపాదించే వారికి కొత్త ఆదాయపు పన్ను విధానం చాలా బాగుంటుంది. అంతకంటే ఎక్కువ సంపాదించే వారుమాత్రం తమ పెట్టుబడులు, ఇతర తగ్గింపులను లెక్కించుకోవాలి. పాత విధానంలో వచ్చే మినహాయింపులను పరిగణనలోకి తీసుకోవాలి. ఏ విధానంలో ఎక్కువ మినహాయింపు ఉంటుందో గమనించి, దాని ప్రకారం పన్ను చెల్లించాలి.

# మీ ఒంట్లో 'సి' ఉందా?

మనలో రోగనిరోధకశక్తి మెరుగ్గా ఉండాలంటే విటమిన్-సి ఎంతో అవసరం. దాన్నెలా పొందాలంటే?




మనలో రోగనిరోధకశక్తి మెరుగ్గా ఉండాలంటే విటమిన్-సి ఎంతో అవసరం. దాన్నెలా పొందాలంటే? ఎలా అందుతుంది... విటమిన్ సి అనగానే...అందరూ కేవలం పుల్లటి పండ్లు, నిమ్మజాతి రకాల నుంచి మాత్రమే అందుతుంది అనుకుంటారు. కానీ, క్యాప్సికం, బొప్పాయి, స్ట్రాబెర్రీ, క్యాలీఫ్లవర్, అనాస, జామ, ద్రాక్ష, పుచ్చకాయ వంటి వాటి నుంచీ విరివిగా లభిస్తుంది. తాజా ఆకుకూరలు, కాయగూరల్లోనూ ఇది పుష్కలం. ఎంత కావాలి... రోజువారీ ఆహారంలో భాగంగా విటమిన్-సి పోషకాన్ని తీసుకోవడం తప్పనిసరి. అయితే దీని అవసరం వయసుల వారీగా ఒక్కొక్కరికీ ఒక్కో రీతిన ఉంటుంది. మగవారు రోజుకి తొంభై మి.గ్రా తీసుకోవడం తప్పనిసరి అయితే మహిళలు డెబ్భై ఐదు మి.గ్రా చొప్పున తీసుకోవాలి. అదే తొమ్మిది నుంచి పదమూడేళ్లలోపు పిల్లలు నలభైఐదు మి.గ్రా వరకూ తీసుకోవచ్చు. ఇది ఇతర విటమిన్లలా శరీరంలో నిల్వ ఉండదు. రోజువారీ తీసుకోవాల్సిందే. ఏంటి ప్రయోజనం... శక్తిమంతమైన యాంటీ ఆక్సిడెంట్ ఇది. శరీరం ఫ్రీరాడికల్స్ బారిన పడకుండా కాపాడుతుంది. వ్యాధినిరోధకశక్తిని పెంచుతుంది. గుండె ఆరోగ్యంగా ఉండేందుకు, మధుమేహాన్ని అదుపులో ఉంచుకునేందుకు, క్యాన్సర్ నివారణలోనూ దీని పాత్ర కీలకం. అంతేనా!చర్మంపై పడిన గీతలను కనిపించకుండా చేసే స్కార్ టిష్యూ, రక్తనాళాలూ, కీళ్ల దగ్గర కీలకంగా పనిచేసే కార్టిలైజ్ టిష్యూ పునర్నిర్మాణంలోనూ ఇది బాగా పనిచేస్తుంది. డోపమైన్, పెప్టైడ్ హార్మోన్ల ఉత్పత్తికి సాయం చేస్తుంది. ఆక్సిడేటివ్ ఒత్తిడిని తగ్గించి క్యాన్సర్ కారకాలనూ అడ్డుకుంటుంది. ఒంట్లో విటమిన్ సి తగినంతగా ఉంటే... గాయాలు త్వరగా మానతాయి. శరీరం తగినంత ఇనుముని శోషించుకునేలా చేస్తుంది.

# సిజేరియన్ తర్వాత.. కోలుకోవాలంటే..!



ఈ రోజుల్లో సిజేరియన్ డెలివరీలు సర్వసాధారణమైపోయాయి. నార్మల్ డెలివరీలో నొప్పుల్ని భరించలేకో, ఇతర అనారోగ్యాల వల్లో.. ఇలా కారణమేదైనా సి-సెక్షన్ డెలివరీల వైపే మొగ్గు చూపుతున్నారు కొందరు మహిళలు. ఈ రోజుల్లో సిజేరియన్ డెలివరీలు సర్వసాధారణమైపోయాయి. నార్మల్ డెలివరీలో నొప్పుల్ని భరించలేకో, ఇతర అనారోగ్యాల వల్లో.. ఇలా కారణమేదైనా సి-సెక్షన్ డెలివరీల వైపే మొగ్గు చూపుతున్నారు కొందరు మహిళలు. అయితే సిజేరియన్ తర్వాత కోలుకోవడానికి చాలా సమయం పడుతుందని, ఆ తర్వాత కూడా దీర్ఘకాలంలో పలు అనారోగ్యాలు తలెత్తే అవకాశాలు ఉంటాయని కొంతమంది భావిస్తుంటారు. కానీ డెలివరీ తర్వాత కొన్ని జాగ్రత్తలు పాటిస్తే సిజేరియన్ నొప్పుల నుంచి త్వరగా కోలుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

## విశ్రాంతిని మించింది లేదు!


సిజేరియన్ తర్వాత తల్లులు ఎంత విశ్రాంతి తీసుకుంటే అంత త్వరగా కోలుకోవచ్చని చెబుతున్నారు నిపుణులు. కుట్లపై ఒత్తిడి పడకుండా అవి త్వరగా మానిపోవడానికి ఇది దోహదం చేస్తుందట! అయితే కొత్తగా తల్లైన వారికి రోజులో చాలా సమయం పాపాయితోనే సరిపోతుంది. వారికి పాలివ్వడం, డైపర్లు/దుస్తులు మార్చడం, వారిని నిద్రపుచ్చడం, ఇలా వారు నిద్రపోయినప్పుడు ఇంటిపని ఏదైనా ఉంటే చేసుకోవడం.. ఇలా ఈ పనులతోనే రోజంతా బిజీబిజీగా గడిచిపోతుంది. ఇక నిద్రపోవడానికి సమయమెక్కడిది? అని చాలామంది తల్లులు ఆందోళన చెందుతుంటారు. దీంతో వారిలో మానసిక ఒత్తిడి పెరుగుతుంది. ఇది ఇటు బాలింతలకు, అటు శిశువుకు.. ఇద్దరికీ మంచిది కాదు. కాబట్టి తల్లైన తొలినాళ్లలో నిద్రలేమిని, ఒత్తిడిని జయించాలంటే ఇతర పనులు పక్కన పెట్టి పాపాయి నిద్రపోయినప్పుడే తల్లులూ నిద్రకు ఉపక్రమించాలని నిపుణులు సలహా ఇస్తున్నారు. ఇలా ఈ సమయంలో ఎక్కువ సమయం విశ్రాంతి తీసుకోవడం వల్ల దీర్ఘకాలంలో నడుంనొప్పి సమస్య కూడా రాకుండా జాగ్రత్తపడచ్చట!

## పాలిస్తే కోలుకుంటారు!



పాలిచ్చే ప్రక్రియ కొత్తగా తల్లైన మహిళలకు ఎంతో ప్రయోజనకరం అంటున్నారు నిపుణులు. ప్రసవానంతరం పెరిగిన బరువు తగ్గడం దగ్గర్నుంచి కుట్లు త్వరగా మానిపోవడానికి, తిరిగి సౌందర్యాన్ని పెంపొందించుకోవడానికి, వెంటనే మళ్లీ గర్భం ధరించకుండా ఉండడానికి.. ఇలా ఎలా చూసినా బాలింతలకు ఎంతో మేలు చేస్తుంది. అయితే పిల్లలకు పాలిచ్చే క్రమంలో తల్లులు కూర్చునే పొజిషన్ కూడా ఇక్కడ కీలకమే అంటున్నారు నిపుణులు. ఇందులో భాగంగా ముందుకి, వెనక్కి వంగిపోకుండా నిటారుగా కూర్చొని చిన్నారికి పాలివ్వాల్సి ఉంటుంది. ఇలా చేయడం వల్ల సిజేరియన్ కారణంగా దీర్ఘకాలంలో నడుంనొప్పి రాకుండా జాగ్రత్తపడచ్చట! ఇక ఈ క్రమంలో మీకు, మీ చిన్నారికి సౌకర్యవంతంగా ఉండడం కోసం నిపుణుల సలహా మేరకు ఫీడింగ్ పిల్లోను కూడా వాడచ్చట!

## పోషకాహారం కావాల్సిందే!




సిజేరియన్ తర్వాత ఇది తినకూడదు, అది తాగకూడదు.. అన్న నియమనిబంధనలు ఇప్పటికీ చాలా ఇళ్లలో ఉండడం మనం చూస్తూనే ఉంటాం. అయితే పాలిచ్చే తల్లులకు ఎలాంటి పథ్యాలు అవసరం లేదని డాక్టర్లు చెబుతున్నారు. గర్భిణిగా ఉన్న సమయంలో సంపూర్ణ పోషకాలు లభించే పదార్థాలన్నీ ఎలాగైతే తీసుకుంటారో ప్రసవానంతరం కూడా అవే ఆహార నియమాలు పాటించాలని, తద్వారా సిజేరియన్ నొప్పుల నుంచి త్వరగా కోలుకోవచ్చని సలహా ఇస్తున్నారు. అలాగే పాలు ఎక్కువగా ఉత్పత్తి కావడం కోసం ఆకుకూరలు, వెల్లుల్లి, కోడిగుడ్లు, పాలు, పాల పదార్థాలు, మాంసం, ఓట్‌మీల్, సోంపు.. వంటివన్నీ రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం ముఖ్యం. ఇక సిజేరియన్ కారణంగా శరీరం కోల్పోయిన నీటి స్థాయిల్ని తిరిగి భర్తీ చేసుకోవడానికి, పాల ఉత్పత్తికి బాలింతలు రోజుకు రెండు నుంచి మూడు లీటర్ల నీరు తాగడం మంచిదట!

# వారు దూరమైనప్పుడు.. ఆ బాధ నుంచి బయటపడాలంటే..!

బాయ్‌ఫ్రెండ్‌తో తెగతెంపులైనా, భాగస్వామితో విడిపోవాల్సి వచ్చినా, స్నేహితులు దూరమైనా.. ఇలాంటి సమయాల్లో మనసు పడే వేదన అంతా ఇంతా కాదు. ఈ బాధను మనసులో దాచుకోలేక, ఎవరితోనూ చెప్పుకోలేక నరకయాతన అనుభవిస్తుంటాం. బాయ్‌ఫ్రెండ్‌తో తెగతెంపులైనా, భాగస్వామితో విడిపోవాల్సి వచ్చినా, స్నేహితులు దూరమైనా.. ఇలాంటి సమయాల్లో మనసు పడే వేదన అంతా ఇంతా కాదు. ఈ బాధను మనసులో దాచుకోలేక, ఎవరితోనూ చెప్పుకోలేక నరకయాతన అనుభవిస్తుంటాం. అలాగని ఈ పరిస్థితిని నిర్లక్ష్యం చేస్తే.. దాని ప్రభావం మన ఆరోగ్యం పైనే కాదు ఇతర అనుబంధాల పైనా పడుతుందంటున్నారు రిలేషన్‌షిప్ నిపుణులు. అందుకే ఈ మనోవేదన నుంచి వీలైనంత త్వరగా బయటపడడం ముఖ్యమంటున్నారు. ఇందుకోసం మన ఆలోచనల్లో, చేతల్లో కొన్ని మార్పులు చేర్పులు చేసుకోవాల్సి ఉంటుంది. అవేంటో తెలుసుకుందాం రండి..



## గుర్తెరగాలి!



చేతులు కాలాక ఆకులు పట్టుకోవడం కంటే.. ముందే జాగ్రత్తపడమంటారు పెద్దలు. కానీ చాలామంది సమస్య వచ్చినప్పుడు చూసుకుందాంలే అనుకుంటారు. మరికొంతమంది.. గోటితో పోయే విషయాన్ని గొడ్డలి దాకా తెచ్చుకుంటారు. ఇది చినికి చినికి గాలివానలా మారి ఇద్దరూ విడిపోయేదాకా వస్తుంది. ఇలా విడిపోయినా.. తాము చేసిన పొరపాట్ల విషయంలో మాత్రం అస్సలు రియలైజ్ కారు. తప్పంతా అవతలి వారిదేనంటూ వారిని నిందిస్తూ మానసికంగా కుంగిపోతుంటారు. దీనివల్ల ఫలితం ఉండకపోగా.. మనోవేదన రెట్టింపవుతుంది. ఇలా జరగకూడదంటే.. అవతలి వారిని నిందించడం మాని.. తాము చేసిన పొరపాట్లేంటో గుర్తెరగమంటున్నారు నిపుణులు. ఇలా స్వయంగా రియలైజ్ కావడం వల్ల కోపతాపాలను తగ్గించుకోవచ్చు.. తద్వారా మనసులోని బాధ కూడా క్రమంగా తగ్గుతుంది. ఒకవేళ పొరపాటు అవతలి వారిదే అయినా.. వారు మీ నుంచి విడిపోయాక వారిపై కోపం ప్రదర్శించడం వల్ల ఎలాంటి ఫలితం ఉండదు. కాబట్టి ఈ విషయాలు గుర్తెరిగితే.. ప్రతికూల ఆలోచనల్లో నుంచి బయటపడి మానసిక సాంత్వన పొందచ్చు.

## పంచుకుంటేనే ప్రశాంతత!


అనుబంధాన్ని తెగతెంపులు చేసుకున్నా ఆ ఆలోచనలు, అనుభవాల నుంచి బయటపడడం అంత సులువు కాదు.. అయితే ఈ బాధను తమ మనసులో దాచుకోవడం వల్లే చాలామంది ఈ సమయంలో ప్రశాంతతను కోల్పోతున్నారని చెబుతున్నారు నిపుణులు. ఎదుటివారిని ఇబ్బంది పెట్టడం ఇష్టం లేకో లేదంటే తమ తప్పులు ఎక్కడ బయటపడతాయోనన్న భయంతోనో.. ఒంటరిగానైనా బాధను భరిస్తారు కానీ ఇతరులతో పంచుకోరు. కానీ కష్టమో, నష్టమో అన్న సంగతి పక్కన పెట్టి మనసులోని బాధను, మీ ఆలోచనల్ని మీ మనసుకు దగ్గరగా ఉన్న వారితో పంచుకుంటే.. కొండంత భారం దిగిన భావన కలుగుతుంది. తద్వారా మీరు మీ మానసిక వేదన నుంచి బయటపడడానికి వారు తగిన సలహాలు సూచించే అవకాశమూ దొరుకుతుంది. ఇది మీకు మరింత సానుకూలమైన అంశం.

## రాస్తున్నారా?

మనసు ప్రతికూల ఆలోచనలు, బాధతో నిండిపోయినప్పుడు దేనిపైనా ఆసక్తి చూపలేం. కానీ ఈ సమయంలో కొన్ని అంశాలపై దృష్టి పెట్టడం వల్ల స్వయంగా మానసిక ప్రశాంతతను సొంతం చేసుకోవచ్చంటున్నారు నిపుణులు. వీటిలో డైరీ రాయడం ఒకటి. ఆ క్షణం మీ మనసులో మెదిలిన ఆలోచనల్ని కాగితం పైన పెట్టడంతో పాటు వాటిని ఓసారి పునఃశ్చరణ చేసుకోండి. అంటే.. ఇది ఒక రకంగా మీ బాధను మీతోనే పంచుకోవడమన్నమాట! దీనివల్ల స్వయంగా రియలైజ్ అయి మనసులోని ప్రతికూల ఆలోచనలు క్రమంగా దూరమవుతాయట! ఇలా రోజూ ఓ పావుగంట పాటు డైరీ రాయడం వల్ల.. యాంగ్జైటీ, ఒత్తిడి, కుంగుబాటు.. వంటి మానసిక సమస్యలు దూరమవుతాయని ఓ అధ్యయనంలో తేలింది. కాబట్టి మానసిక ఆలోచనల్ని అదుపు చేసుకోవాలంటే ఇది చక్కటి మార్గం అంటున్నారు నిపుణులు.

## ఇకనైనా 'హద్దు' దాటకుండా!

మనం చేసే పొరపాట్ల నుంచి ఎన్నో విషయాలు నేర్చుకుంటాం..




తిరిగి వాటిని పునరావృతం చేయకుండా జాగ్రత్తపడతాం. అనుబంధం దెబ్బతిన్నా, కలతలొచ్చినా.. ఈ సూత్రం వర్తిస్తుందంటున్నారు నిపుణులు. నిజానికి గత ఆలోచనల నుంచి బయటపడడం కష్టమే అయినా.. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితి మళ్లీ తలెత్తకుండా ముందు జాగ్రత్త తీసుకోవడానికి, ఈ దిశగా మనసును దృఢం చేసుకోవడానికి ఇదే సరైన సమయం అంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో మీకంటూ కొన్ని హద్దులు పెట్టుకోవడం, ఎదుటివారిని నొప్పించకుండా ఉండాలని మీకు మీరే కొన్ని నియమాలు పెట్టుకోవడం.. కాలానుగుణంగా వీటిని మర్చిపోకుండా కట్టుబడి ఉండడం వల్ల.. మనసులోని బాధలన్నీ దూరమవుతాయి. మీలో కొత్త ఉత్సాహం జనిస్తుంది. ఇదే మిమ్మల్ని సానుకూలంగా ముందుకు నడిపిస్తుంది.

# పొట్టి బట్టలేసుకొని ఈ ఆటలేంటి' అనేవారు!



అమ్మాయి అది చేస్తే తప్పు.. ఇది చేస్తే తప్పు.. అన్న ధోరణి ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో కనిపిస్తుంది. పొట్టి పొట్టి బట్టలేసుకొని ఆటలాడుతుంటే అవహేళన చేసే వారే ఎక్కువమంది ఉంటారు. హాకీ స్టార్ వందనా కటారియా కూడా గతంలో ఇలాంటి వివక్షనే ఎదుర్కొంది. అమ్మాయి అది చేస్తే తప్పు.. ఇది చేస్తే తప్పు.. అన్న ధోరణి ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో కనిపిస్తుంది. పొట్టి పొట్టి బట్టలేసుకొని ఆటలాడుతుంటే అవహేళన చేసే వారే ఎక్కువమంది ఉంటారు. హాకీ స్టార్ వందనా కటారియా కూడా గతంలో ఇలాంటి వివక్షనే ఎదుర్కొంది. ఇరుగుపొరుగు వాళ్ల అనే మాటలకు 'అమ్మాయిగా ఎందుకు పుట్టానా?' అని ఒకానొక సమయంలో బాధపడిన ఆమె.. తన ఆటతోనే విమర్శకుల నోళ్లు మూయించాలనుకుంది. ఆ మాటను నిజం చేస్తూ.. భారత మహిళల హాకీ జట్టులో తిరుగులేని ప్లేయర్‌గా ఎదిగింది. 320 అంతర్జాతీయ మ్యాచ్‌లాడి.. 300 మ్యాచ్‌ల క్లబ్‌లోకి చేరిన తొలి భారతీయ మహిళా హాకీ ప్లేయర్‌గానూ చరిత్రకెక్కింది. అయితే ఈ హాకీ క్వీన్ తాజాగా తన అంతర్జాతీయ క్రీడా కెరీర్‌కు వీడ్కోలు పలికింది. ఈ నేపథ్యంలో ఈ స్టార్ ప్లేయర్ స్ఫూర్తిదాయక ప్రస్థానం మీకోసం..! ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌లో పుట్టిపెరిగింది వందన. ఆమెకు చిన్నతనం నుంచి ఆటలంటే చాలా ఇష్టం. ముఖ్యంగా హాకీని ఇష్టపడిన ఆమె.. తోటి అబ్బాయిలతో కలిసి ఈ ఆట ఆడేది. ఇది చూసి ఇరుగుపొరుగు వారు అవహేళన చేసేవారు. 'ఆడపిల్లకు ఈడొచ్చాక పెళ్లి చేయక ఈ ఆటలేంటి?' అని దెప్పిపొడిచే వారు. పొట్టిపొట్టి బట్టలేసుకొని సాధన చేస్తుంటే నానా మాటలూ అనేవారు. అయితే ఇవన్నీ పట్టించుకొని ఆటను పక్కన పెట్టేస్తే వందన ఇప్పుడీ స్థాయిలో ఉండేదే కాదు.



## చపాతీ కర్ర పట్టుకోమన్నారు!

అయితే స్థానికులు, ఇరుగుపొరుగు వారు అనే మాటలకు ఒకానొక దశలో విసుగెత్తిపోయిన వందన.. ఆడపిల్లగా పుట్టినందుకు బాధపడ్డానంటోంది. 'స్కూల్లో ఖో-ఖో, కబడ్డీ ఎక్కువగా ఆడేదాన్ని.. ఈ క్రమంలో కొన్ని పోటీల్లో కూడా పాల్గొన్నా. అయితే హాకీని ఎంచుకోవాలనుకుంది మాత్రం మా అక్కల్ని చూశాకే! వాళ్లు హాకీ ఆడడం చూశాక నాకూ ఈ క్రీడపై మక్కువ పెరిగింది. అయితే ఆర్థిక పరిస్థితులు సహకరించక.. మొదట్లో మేం ముగ్గురం ఒకే జత షూస్‌ని ధరించి వేర్వేరుగా పోటీల్లో పాల్గొనేవాళ్లం. ఇలా మేం ఆడడం చూసి చాలామంది.. హాకీ స్టిక్ వదిలేసి రోటీ స్టిక్ పట్టుకోమని ఉచిత సలహాలిచ్చేవారు. పొట్టిపొట్టి బట్టలేసుకొని ఈ ఆటలేంటి అని మొహమ్మీదే అనేవారు. వాళ్ల మాటలు వినీ వినీ విసుగెత్తి 'అసలు ఆడపిల్లగా ఎందుకు పుట్టానా?' అనిపించేది. అయితే ఎవరేమన్నా నాన్న మాత్రం మాకే మద్దతిచ్చేవారు. ఇలా ఆయన ప్రోత్సాహంతోనే హాకీపై సీరియస్‌గా దృష్టి పెట్టేందుకు మీరట్‌కు వెళ్లిపోయా. నాన్న పాలు అమ్ముతూనే నెలనెలా కొంత డబ్బు పంపించేవాడు. ఆపై లేగదూడల్ని అమ్మి.. ఆ వచ్చిన డబ్బుతో నాకు నాణ్యమైన హాకీ కిట్ కొనిచ్చాడు. ఆ తర్వాత కొన్నాళ్లకు రాష్ట్ర జూనియర్ టీమ్‌లో చేరే అవకాశం వచ్చింది. ట్రెనింగ్ కోసం స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా హాస్టల్‌లో ఉన్న నేను.. ఆ సమయంలో ఆటను, అక్కడి సౌలభ్యాల్ని ఎంతగానో ఎంజాయ్ చేశా..' అంటూ తన జీవితంలోని ఎత్తుపల్లాల్ని నెమరు వేసుకుంది వందన.



## మనసుతో యుద్ధం చేశా!

ఎవరేమన్నా సానుకూల దృక్పథంతో అడుగు ముందుకు వేసిన వందన ఇక ఆపై వెనుతిరిగి చూడలేదు. 2011లో భారత మహిళల హాకీ జట్టులోకి వచ్చిన ఆమె.. ఈ 14 ఏళ్ల కాలంలో మహిళా జట్టు అందుకున్న విజయాల్లో కీలక పాత్ర పోషించింది. 2013లో 'జూనియర్ వరల్డ్ కప్'లో జట్టు కాంస్య పతకం నెగ్గడంలో ముఖ్య భూమిక పోషించిన వందన.. టోక్యో ఒలింపిక్స్‌లో మన మహిళల జట్టు సెమీస్ చేరడంలోనూ తన వంతు కృషి చేసింది. అయితే సెమీస్‌లో ఓడిపోవడంతో.. ఆమెపై, ఆమె కుటుంబంపై తన గ్రామస్థులు కులదూషణకు పాల్పడ్డారు. ఆ సమయంలో మానసికంగా కుంగిపోయిన వందన.. తన జట్టు సహచరుల వల్లే ఈ స్థితి నుంచి తిరిగి బయటపడగలిగానని ఓ సందర్భంలో చెప్పుకొచ్చింది.

## 300 క్లబ్‌లోకి..!

టోక్యో క్రీడల కోసం సన్నద్ధమవుతున్నప్పుడే తన తండ్రిని కోల్పోయింది వందన. కెరీర్ ఆసాంతం తన వెన్నంటే నిలిచిన ఆయన ఒక్కసారిగా దూరమవడంతో తన వెన్నెముక విరిగినంత పనైందంటూ ఎమోషనల్ అయింది. ఆ సమయంలోనూ తన జట్టు, కోచ్‌లే తనను ఈ బాధ నుంచి బయటపడేశారని అంటోన్న వందన.. తన 15 ఏళ్ల కెరీర్‌లో పలు ఘనతలు సాధించింది. 2011లో అరంగేట్రంలోనే మన మహిళల జట్టు 'ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ'ని అందుకోవడంలో కీలక పాత్ర పోషించిన ఆమె.. 2016లో 36 ఏళ్ల విరామం తర్వాత రియో ఒలింపిక్స్‌కి అర్హత సాధించిన భారత జట్టులోనూ చోటు సంపాదించింది. అంతేకాదు.. ఒలింపిక్స్‌లో హ్యాట్రిక్ గోల్స్ చేసిన తొలి భారతీయ మహిళా హాకీ ప్లేయర్‌గానూ నిలిచింది. ఆసియా క్రీడలు, కామన్వెల్త్ క్రీడల్లోనూ మహిళా హాకీ జట్టు విజయాల్లో, పతకాల వేటలో కీలక పాత్ర పోషించిన వందన.. ఇప్పటివరకు మొత్తంగా 320 మ్యాచులాడింది. 158 గోల్స్ నమోదు చేసింది. 300 మ్యాచ్‌ల క్లబ్‌లోకి చేరిన తొలి భారతీయ మహిళా హాకీ ప్లేయర్‌గానూ చరిత్ర సృష్టించింది వందన.

## అవెంతో ప్రత్యేకం!

'అసలు హాకీ ఆడతానని, దేశానికి ప్రాతినిధ్యం వహిస్తానని నేను అనుకోలేదు. అలాంటిది 15 ఏళ్లుగా ఆటకే నా జీవితాన్ని అంకితం చేశాను. ఇన్నేళ్లూ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించడం, 300 మ్యాచ్‌ల క్లబ్‌లోకి అడుగుపెట్టడం, టోక్యో ఒలింపిక్స్‌లో సెమీస్‌కు చేరడం.. ఇవన్నీ నా కెరీర్‌లో మైలురాళ్లుగా మిగిలిపోయాయి. ఇప్పటికీ నేను ఫామ్ కోల్పోలేదు. ప్రతి మ్యాచ్‌లో సమర్థంగా రాణించగలను.. జట్టుకు విజయాల్ని అందించగలను. అయితే ఇలా కెరీర్‌లో అత్యున్నత దశలో ఉన్నప్పుడే నా ఆటకు వీడ్కోలు పలకాలనుకున్నా. అందుకే ఇంత సడన్‌గా రిటైర్మెంట్ ప్రకటించా.. ఇదెంతో భావోద్వేగ క్షణం. నేను ముందు నుంచీ నమ్మిన సిద్ధాంతం ఒకటే! ఆడపిల్లలకు వ్యతిరేకంగా ఉన్న ఈ సమాజం ఎప్పటికైనా మారుతుందని! ప్రస్తుతం మా గ్రామంలోనే ఈ మార్పు కనిపిస్తోంది. ఇప్పుడు అక్కడ వందలాది మంది చిన్నారులు హాకీ ఆడుతున్నారు. అందులోనూ ఎక్కువ మంది బాలికలే! నేను ఊరికి వెళ్లినప్పుడు వాళ్లంతా నా చుట్టూ చేరతారు.. హాకీ మెలకువలు, లశిక్షణ గురించి అడుగుతుంటారు. ఎప్పటికైనా ఈ క్రీడలో మరింతమంది అమ్మాయిల్ని ప్రోత్సహించాలనుకుంటున్నా..' అంటూ తన భవిష్యత్ లక్ష్యాల గురించీ చెప్పకనే చెప్పిందీ హాకీ క్వీన్. తన క్రీడా స్ఫూర్తికి గుర్తింపుగా భారత ప్రభుత్వం నుంచి 'అర్జున' అవార్డు, 'పద్మశ్రీ' పురస్కారాలు అందుకుంది వందన.

# విమానాల ఫొటోగ్రాఫర్!

జుయ్ అని శబ్దం వినడం ఆలస్యం... 'ఆయ్ విమానం' అంటూ పరుగెత్తడం ప్రతి ఒక్కరి చిన్ననాటి జ్ఞాపకాల్లో భాగమే. ఇప్పటికీ తెలిసో తెలియకో తలెత్తి చూస్తుంటాం కూడా. అదో తెలియని అనుభూతి. వాటినే ఫొటోలుగా భద్రపరుచుకుంటోంది అనామిక జీఎస్! జుయ్ అని శబ్దం వినడం ఆలస్యం... 'ఆయ్ విమానం' అంటూ పరుగెత్తడం ప్రతి ఒక్కరి చిన్ననాటి జ్ఞాపకాల్లో భాగమే. ఇప్పటికీ తెలిసో తెలియకో తలెత్తి చూస్తుంటాం కూడా. అదో తెలియని అనుభూతి. వాటినే ఫొటోలుగా భద్రపరుచుకుంటోంది అనామిక జీఎస్! చిన్నప్పట్నుంచే విమానాలు చూడటమంటే అనామికకు ఆసక్తి. ఈమెది తిరువనంతపురం. వీళ్ల ఇల్లు ఎయిర్‌పోర్ట్‌కి దగ్గర్లో ఉండేది. దీంతో వాటిని చూడటం ఈమెకు వ్యాపకంగా మారింది. తండ్రి గోపకుమార్ మాత్రికకి ఫొటోగ్రఫీ అంటే ఇష్టం. అది చూసి తనూ నేర్చుకుంది. సరదాగా సెల్‌ఫోన్‌లో తనకు నచ్చిన విమానాల ఫొటోలు తీసేది. దీన్ని సీరియస్‌గా కొనసాగించింది మాత్రం లాక్‌డౌన్‌లోనే. ఆ సమయంలో కెమెరా కొనుక్కుని వివిధ దేశాల ఏరోప్లేన్లను క్లిక్ మనిపించేది. కేవలం శబ్దం విని అది ఏ విమానమో కూడా చెప్పేయగలదట. తన ఫొటోలతో ఎగ్జిబిషన్‌నీ నిర్వహించింది. అంతర్జాతీయ వెబ్‌సైట్లల్లోనూ తన ఫొటోలు ప్రచురితమయ్యాయి. అంతాబాగానే ఉంది కానీ... విమానాల ఫొటోలు తీయడం వల్ల లాభమేంటి అనే సందేహమొస్తుంది కదా! గతంలో తనొక ఫొటో తీసింది. ఒక పక్షి త్రుటిలో విమానాన్ని తాకబోయి ఆగింది. అదే తగిలుంటే? తన ఫొటోను చూసిన సంబంధిత అధికారులు తక్షణం దగ్గర్లో పోగవుతున్న చెత్తను తొలగింపజేశారు. దీంతో ఆహారం కోసం పక్షులు రావడం తగ్గింది. ఇవేకాదు, గాలిపటాలు, ప్రచారాల కోసం ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ పోస్టర్లు, ఎయిర్ బెలూన్లు అన్నీ వాటికి ప్రమాదం తెచ్చిపెట్టేవే. వీటిపై



పాంప్లెట్లు, సోషల్‌మీడియా ద్వారా అవగాహన కల్పించడానికి సాయపడుతోంది. వీళ్లను ప్రత్యేకంగా 'ప్లేన్ స్పాటర్స్' అనీ పిలుస్తారు. వీళ్లు ఫొటోలు మాత్రమే తీయరు. విమానాల నుంచి వచ్చే శబ్దంతీరు, ఇంజిన్ రకం, కాక్‌పిట్ ఎక్కడుంది వంటివన్నీ నోట్ చేస్తారు. ఈ డేటా ప్రమాదాల సమయంలో అధికారులకు ఉపయోగపడుతుంది. అనామిక ప్రస్తుతం ఇంటర్ చదువుతోంది. కేరళలో అతిపిన్న, ఏకైక మహిళా ప్లేన్ స్పాటర్ తను. ప్రపంచమంతా తిరిగి విమానాలను క్లిక్ మనిపించాలి అన్నది తన కోరిక. అన్నట్టూ ఇంత ఆసక్తి ఉంది కదా అని ఏవియేషన్ రంగంలోకి వస్తుందనుకునేరు. ఇది ఇష్టమైన వ్యాపకం మాత్రమే. తన లక్ష్యం డాక్టర్ అవ్వడం.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com